

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

గురువారం 7-8-2025 పేజీలు : 12


## ప్రాణాలకి తెగించి కాపాడిన కాళేశ్వరం గంగ పుత్రులు



మహాదేవపూర్ ఆగస్టు 06(విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ శ్రీ కాళేశ్వర పుణ్యక్షేత్రం అతి పవిత్రమైన గోదావరి నదిలో పుణ్య స్ధానానికి వచ్చిన మల్హార్ మండల్ పెద్దతుండ్ల (కిషన్ రావు పల్లి) గ్రామానికి చెందిన వ్యక్తి స్ధననికి గోదావరి లోపాలకి వెళ్లి ఈత కొడుతుండగా ప్రమాదవశత్తు ఆ వ్యక్తి ఒకేసారి ప్రవాహంలోకి కొట్టుకపోవడంతో అక్కడున్న భక్తులు కేకులు వేశారు. దినిని గమనించిన గంగ పుత్రులు బోటింగ్ సహాయంతో హుటాహుటిన వెళ్లి ఆ వ్యక్తిని కాపాడారు, కాపాడడంతో భక్తులందరూ గంగపుత్రులను అభినందించారు

## పూతలపట్టు ఉన్నంత పాఠశాలలో
# ఆకస్మిక తనిఖీలు
### ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ కమిషనర్ దేవి గంజిమల



చిత్తూరు, ఆగస్టు 06 ( విజన్ ఆంధ్ర ) : ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషనర్ దేవి గంజిమల చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, మండల కేంద్రమైన పూతలపట్టు ??ఉన్నంత పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

తన్నిఖీలలో భాగంగా ఉన్నత పాఠశాలలో వంటశాలను పరిశీలించి, విద్యార్థులకు తగు మోతాదులో సరైన భోజనం అందించడం లేదని వంట వారిపై మరియు ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులపై మండిపడ్డారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని వారికి సూచించారు.

పర్యటనలో భాగంగా దేవి గంజిమల మాట్లాడుతూ నిన్నటి నుంచి చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్నామని స్కూల్స్, అంగన్వాడి సెంటర్స్, ఎంఎల్ఎస్ పాయింట్స్, రెసిడెన్షియల్ హాస్టల్, వెల్ఫేర్ హాస్టల్, కొన్ని పీహెచ్సీలు సందర్శించి ఇప్పుడు పూతలపట్టు ఉన్నత పాఠశాలలో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. రేపటి నుంచి తిరుపతి జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డబ్ల్యూ నాగేశ్వరరావు తో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఉద్యమం సజీవం

### తెలంగాణ ఉద్యమ ఆయువుపట్టు గద్దర్ నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, ఆగస్టు 6: ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దరన్న అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో.. గద్దర్ చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబంలో పుట్టి ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టిసారించకుండా ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్యపర్చారని కొనియాడారు. పలు ఉద్యమ



సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తు చేశారు. గద్దర్ సాంస్కృతిక, సాహితీ సేవలకు గుర్తింపుగా జూన్ 14న గద్దర్ పేరిట తెలంగాణ

10 పేజీలో...

## త్రాగడానికి మంచినీరు ఇవ్వండి
### ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన

అలంపూర్ ఆగస్టు 6(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో గత మూడు నెలలుగా తాగునీటి సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తూ నీళు రావడంలేదని ఆరోపించారు. నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస అవసరాలకు కూడా నీరు దొరకడం లేదని, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదని తెలిపారు. స్థానిక అధికారులు స్పందించకపోతే కలెక్టర్ కార్యాలయం దగ్గర త్వరలో ఆందోళన చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే రహదారులపై ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం చేయాలి

11 పేజీలో...

## 'జలకన్య' లో కనీస వసతులు కరువు

-కవలం ప్రవేశం కొరకే వంద రూపాయలు వసూలు చేస్తున్న నిర్వాహకులు

-ఐదు సంవత్సరాల పిల్లలకు సైతం వంద కట్టాల్సిందే

-చూచి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికార యంత్రాంగం

9 లో...

### తెలంగాణ ఉద్యమ నేత జయశంకర్‌కు
## బిజెపి ఘన నివాళి

- ఆచార్య జయశంకర్ కలలు కన్న తెలంగాణను నిర్మించేందుకు బీజేపీ కృషి
- చేవెళ్ల మున్సిపల్ భాజపా అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, మండలాధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్

11 లో...




## టిపియూఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం




12 పేజీలో...

## ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను తనిఖీ
### డీటీఓ టి.వెంకటేశ్వరరావు

గద్వాల ఆగస్టు 6(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాల బస్సులను జిల్లా ఆర్టీవో అధికారులు తనిఖీలు ముమ్మరం చేసి ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేశారు. డీటీఓ టి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. బస్సుల ఫిట్‌నెస్‌కు యాజమాన్యాలే బాధ్యత వహించాలని హెచ్చరించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ఆగస్టు-06( విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని స్టేట్ ఫంక్షన్ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పిస్తున్నామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు.

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని , ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

ఇచ్చోడ, ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి ని బుధవారం ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ఫి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం రాజీలేని పోరాటం చేశారని, విద్యారంగంలో తన జీవితాన్ని అంకితం చేయడంతో పాటు, తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలే రాష్ట్ర ఏర్పాటుకు నాంది పలికాయని గుర్తుచేశారు. యువత ఆయన ఆశయాలను స్మరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సరస్వతి, సాంస్కృతిక సమన్వయకర్త నరసయ్య , అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'స్థానికం 'లో సత్తా చాటాలి

## -హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్




విజన్ ఆంధ్ర ఆగస్టు 06 భీమదేవరపల్లి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం లో బుధవారం భీమదేవరపల్లి మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ గ్రామాలవారిగా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాం లో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ డా.సుధీర్ కుమార్, మండల మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్, మండల అధ్యక్షుడు సురేందర్, ఆయా గ్రామాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సిద్ధంకావాలి

## హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగస్టు 6 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున భీమదేవరపల్లి మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ గ్రామాలవారిగా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని, గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ,జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై అండగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో భీమదేవరపల్లి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన ధ్యేయంగా బ్రతికిన మహనీయుడు అని తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు, మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిన సిద్ధాంతకర్త జయశంకర్ అని పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా తెలంగాణది అని నమ్మి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులు జయశంకర్ అని అన్నారు.



# తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళులు...




గోదావరిఖనిరూరల్,ఆగస్టు,6(విజన్ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష జీవితముగా యావత్ ప్రపంచానికి చాటి చెప్పి రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహా గొప్ప నాయకుడు ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు,తెలంగాణ జాతిపితగా ప్రభుత్వం ప్రకటన చేయాలని కవి రచయిత"ఖని " స్నేహసాహితీ గ్రంథాలయం వ్యవస్థాపకులు ఏలేశ్వరం వెంకటేశ్ డిమాండ్ చేశారు.ముందుగా జయశంకర్ జయంతి సందర్భంగా స్నేహ సాహితీ గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.తొలి దశ తెలంగాణ ఉద్యమం.మరియు మలిదశ ఉద్యమంలోనూ కీలక భూమిక పోషించిన జయశంకర్ సారు తెలంగాణ రాష్ట్రం సాకారం కోసం మాత్రమే కాకుండా తెలంగాణ వచ్చిన తరువాత ఎలా ఉండాలో చెప్పిన సిద్ధాంత కర్త జయశంకర్ సామాజిక తెలంగాణను ఆయన కోరారని ఆ దిశగా ఆలోచనలు చేయడం మాత్రమే కాకుండా,ఉద్యమానికి దిశను కూడా నిర్దేశం చేశారన్నారు.సామాజిక తెలంగాణ కోసం పాటు పడాలని అదే విధంగా ఆయనను తెలంగాణ జాతి పితగా ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ లక్ష్మీనారాయణ పుట్ట రాజన్న.పోశయ్య, రమేష్.ప్రముఖ కవి రాకుమార్,చారి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

గంభీరావుపేట ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ స్తూపం వద్ద విశ్వబ్రాహ్మణ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం చిత్రపటానికి పూలమాలవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మరియు ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర సాధన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ గారి 91వ జయంతిని పురస్కరించుకొని ప్రిన్సిపల్ వి విజయలక్ష్మి ఆధ్వర్యంలో కళాశాలలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ, జయశంకర్ తెలంగాణ రాష్ట్రం వెనకబాటుతనాన్ని గుర్తించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం గా ఏర్పడినప్పుడే ఆంధ్ర పాలకుల నుండి విముక్తి పొంది అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని భావించి, తెలంగాణ రాష్ట్ర సాధన కు ఎన్నో ఉద్యమాలను నిర్వర్తించి, ప్రజలందరూ తెలంగాణ రాష్ట్ర సాధనలో మమేకమయ్యేటట్లుగా అహర్నిశలు కష్టపడి రాష్ట్ర సాధనకు రాచ బాటలు వేసిన మహోన్నత వ్యక్తి, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్. జయ శంకర్ సారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షుడు వేణు, చేపూరి ప్రభాకర్, సంతోష్ చారి, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాప గారి వెంకట్ స్వామి గౌడ్, మాజీ ఎంపీటీసీ ఏగదండి స్వామి, కృష్ణ ప్రసాద్, వెంకయ్య గారి రమేష్, మిట్టపల్లి బాలరాజు, నరేష్ చారి, మిట్టపల్లి శ్రీనివాస్, సుధాకర్, దోశల శంకర్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించాలి



విజన్ ఆంధ్ర ఆగస్టు 06 భీమదేవరపల్లి : ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని జేపీసీ చైర్మన్ ద్యాగల సారయ్య అన్నారు. మండలంలోని ముల్కనూర్ లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో, ప్రొఫెసర్గా ఆయన చేసిన సేవలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డా. ఎదులాపురం తిరుపతి, కొలుగురి రాజు ,అదరి రవీందర్,చెప్యాల ప్రకాష్, మాట్ల వెంకటస్వామి, రేణికుంట్ల బిక్షపతి ,గజ్జల సురేష్, తూముల సదానందం, ఎల్కుర్తి ప్రభాకర్, చాగంటి వెంకటేశ్వర్లు, కుమారస్వామి ,ప్రభాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సామాజిక తనిఖీ



స్టేషన్ ఘన్ పూర్, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలంలో చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై చేపట్టిన సామాజిక తనిఖీ బుధవారం జరిగింది. గ్రామాల వారిగా నిర్వహించిన తనిఖీల అనంతరం మండల స్థాయి సామాజిక తనిఖీ నేడు నిర్వహించారు. ఈ తనిఖీలో ఏడి చంద్రశేఖర్, డిబిసి ఏఎం సంధ్యారాణి, జేక్యుసి రాజ వర్ధన్ రెడ్డి, ఎస్టిఏం అంది గౌడ్, ఎస్ఆర్పి నరసయ్య, ఎంపీడీవో జయశ్రీ, ఏపీఓ ప్రేమయ్య, ఈసీ కిరణ్ టిఏలు సునీత, జాంబ, కరుణాకర్, సిఓలు మీనాక్షి, రవి, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు సరిపడా నాణ్యమైన విద్యుత్ అందించాలి

## - రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో

గంభీరావుపేట ఆగస్టు 6(విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండలంకొత్తపల్లి రాజుపేట శ్రీ గాద కోల మద్ది గ్రామ రైతులు బుధవారం రోజున వ్యవసాయానికి సరిపడా విద్యుత్ ఇవ్వడం లేదని,కామారెడ్డి, దుబ్బాక ప్రధాన రోడ్డు పైన బైఠాయించి ధర్నా నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ,ఉదయం నాలుగు గంటలకు వచ్చిన కరెంటు సాయంత్రం నాలుగు గంటల వరకు కూడా పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదు మధ్యలో కూడా దాదాపు 8, 10 సార్లు కరెంటు ట్రిప్ అయినా ఆ యొక్క సమయాన్ని కూడా నింపకుండా రైతులను ఎంతో తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నారని, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా చేస్తున్న రైతుల వద్దకు సంబంధిత ఏఈ వచ్చి రైతులకు వారం రోజులలో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాలు విరమింప చేశారు. ఇట్టి ధర్నాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది దగ్గరుండి బందోబస్తు నిర్వహించి రైతులను సముదాయించారు. వారం రోజులలో సమస్య పరిష్కరించకపోతే మళ్లీ పెద్ద ఎత్తున నిరసనకు దిగుతామని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పి ఎస్ సి సి చైర్మన్ భూపతి, రాజుపేట మాజీ సర్పంచ్ అల్లే సత్యం కొత్తపల్లి మాజీ సర్పంచ్ నాగరాజుగౌడ్ శ్రీగాదా మాజీ ఉప సర్పంచ్ మహేష్ జిల్లా మాజీ కోఆప్షన్ గౌస్ ఉద్దీన్ అల్లే సత్యం సుధాకర్ రావు రమేష్ నరేష్, లింగం, సుదర్శన్, బందల కిషన్, రాజు, ఎల్లారెడ్డి, తోపాటు పలువురు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాలకు పన్నులు చెల్లించాలి

## ● జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 06 ( విజన్ ఆంధ్ర ) : గ్రంథాలయాలను అభివృద్ధిపరిచేందుకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు గ్రంథాలయం పన్నులను తప్పనిసరిగా చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ అధికారులను ఆదేశించారు. బుధవారం గ్రంథాలయం పన్ను వసూలు కమిటీతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) తన ఛాంబర్లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రంథాలయ సంస్థలకు ప్రధాన ఆదాయ వనరులు గ్రంథాలయ పన్ను మాత్రమేనని, పన్నులు వసూలును బట్టి జిల్లాలో అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు చెల్లించాల్సిన గ్రంథాలయం పన్నులను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా గత 5 సంవత్సరాలుగా చెల్లించాల్సిన గ్రంథాలయాల బకాయి పన్నును చెల్లించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. గ్రంథాలయాలను జ్ఞానాన్ని పెంపొందించే దిశగా తీర్చిదిద్దాలని, భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపయోగపడే విధంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. అధికారులు గ్రంథాలయాలను సందర్శిస్తూ అవసరాల మేరకు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను సమకూర్చేందుకు తమ తోడ్పాటు అందించాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు, గ్రంథాలయ కార్యదర్శి సురేష్, మున్సిపల్ కమిషనర్లు బలరాం నాయక్, విక్రమ్ సింహారెడ్డి, వెంకటయ్యలు పాల్గొన్నారు.

# త్యాగాల స్ఫూర్తికి దర్పనం స్థూపాలు

## ..సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి......



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఆగస్టు06(విజన్ ఆంధ్ర)బీ ప్రజా సమస్యల పట్ల ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి అమరుల త్యాగాల స్ఫూర్తికి నిదర్శనం ఎర్రని స్థూపాలు అని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు.బుధవారం నిడమనూరులో సిపిఎం మాజీ మండల కమిటీ సభ్యులు, సీఐటీయూ జిల్లా నాయకులు గోగుల వెంకన్న 5వ వర్ధంతి సందర్భంగా స్థూపం ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంఘంలో పనిచేస్తూ క్రమంగా పార్టీ కార్యక్రమాలకు ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై సిపిఎం పార్టీతో అనుబంధం పెంచుకొని అనేక ప్రజా ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి మండల కమిటీ సభ్యులుగా పని చేశారని ఆయన లేని లోటు నిడమనూరు మండలం కార్మిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు.కార్మికుల పట్ల,కార్మిక సమస్యల పట్ల,మంచి అవగాహన కలిగి కార్మికులకు రావాల్సిన హక్కుల సాధన కోసం నిరంతరం తపన పడేవాడని అతని ఆశయ సాధన కోసం,మండలంలో పార్టీ సభ్యులు కార్మిక సంఘాల నాయకులు ఐక్యంగా ప్రజా ఉద్యమాలు నిర్వహించి,పార్టీని కార్మిక సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,మండల కార్యదర్శి కందుకూరి కోటేష్,పెద్దవూర,తిరుమలగిరి సాగర్ మండల కార్యదర్శిలు దుబ్బా రామచంద్రయ్య,జటావత్ రవి నాయక్,సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి,మలికంటి చంద్రశేఖర్,వింజమూరు శివ,తోటపల్లి బాల నారాయణ,ముత్యాల కేశవులు,కొండేటి సామంతు,సిఐటియు నాయకులు బొడ్డు లింగయ్య,గోలి లక్ష్మీనారాయణ,నక్క కోటయ్య,మీరావాలి,వింజమూరు వుల్లయ్య,మల్లయ్య,వెంకటమ్మ,బొజ్జ యేసు,వింజమూరి రామచంద్రయ్య,వెంకట రాములు,గోగుల సైదులు,కుంచెం శివ,సోర్పు నారాయణ,బోర్రయ్య, వెంకటమ్మ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర సాధనకై జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు

## ౦ తొలి,మలి దశ ఉద్యమ కెరటం ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్.

## ౦ ఇంచార్జ్ అడ్మిన్ మల్లారెడ్డి (ఏసీపీ)



గోదావరిఖని ఆగస్టు-06(విజన్ ఆంధ్ర) నితెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని ఇంచార్జ్ అడ్మిన్ మల్లారెడ్డి ఏసీపీ అన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం రామగుండము పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది ప్రొ.జయశంకర్ సార్ చిత్రపటం వద్ద పూలను వుంచి తమ నివాళులను అర్పించారు.

ఈ సందర్భంగా ఇంచార్జ్ అడ్మిన్ మల్లారెడ్డి ఏసీపీ మాట్లాడుతూ..... తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉ ద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమం లో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్ , ఇన్స్పెక్టర్ లు చంద్ర శేఖర్ గౌడ్, భీమేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, దామోదర్, మల్లేషం,వామన్ మూర్తి సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సందీప్, సంధ్య, సీసీ హరీష్ సిపిఓ సిబ్బంది , వింగ్స్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలం

## -బిజెపి మండల అధ్యక్షులు బిక్కు రాథోడ్



గాదిగూడ, అగస్టు 06(విజన్ ఆంధ్ర) ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాకుండా మొండి వైఖరి వ్యవస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని బీజేపీ మండల అధ్యక్షులు బిక్కు రాథోడ్ అన్నారు.బుధవారం నార్నూర్ మండల కేంద్రంలో గంగాపూర్ తాడిహత్నూర్ భీంపూర్ నార్నూర్ గ్రామాల ప్రజలతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను మర్చిపోయారని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులే లబ్ది పొందుతున్నారని మండిపడ్డారు. పేదలకు మంజూరు చేయకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులకు నచ్చిన వారికే ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతున్నదని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ళ పేరుతో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలలో తిరుగుతే ప్రజలు మీ భరతం పడతరని మండిపడ్డారు.ఇళ్ళు కట్టడానికి స్థలం లేనివారికి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లుని కట్టిస్తానని చెప్పి మరిచిపోయిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే ఆది రేవంత్ రెడ్డి అని అన్నారు.రాబోయే రోజులలో పేద వారికి ఇళ్లను మంజూరు చేయకుంటే బారి ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతారని ఆరోపించారు. బారి వర్షాన్ని కూడా లెక్క చేయకుండా నిరసన తెలిపారు. ఈ నిరసనలో జిల్లా నాయకులూ చాళుంకర్ ప్రకాష్,దేవిదాస్,తెలంగారావు,రాహుల్,శ్రీధర్,ధర్మరక్షక్, సంతోష్,రాజబాబు,సావన్,శ్రీకాంత్ పాల్గొన్నారు



# ఓటరు జాబితా సవరణకు సహకరించండి

## ... ఆర్డిఓ డిఎస్ వెంకన్న

స్టేషన్ ఘన్ పూర్, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): ఓటరు జాబితా సవరణకు ప్రజలు సహకరించాలని ఆర్డిఓడిఎస్ వెంకన్న కోరారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ డివిజన్ కేంద్రంలో బుధవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ఆదేశం, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఓటరు జాబితా తాజ ప్రచురణలో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. సర్వే సిబ్బంది ఇంటింటికి వచ్చిన సమయంలో ప్రతి ఒక్కరూ వారి వివరములను సరి చూసుకొని ఏమైన సవరణలు లేదా మార్పులు లేదా క్రొత్తగా చేర్పులు ఉంటే పూర్తి ఆధారములతో సర్వే సిబ్బందికి తెలపాలని కోరారు. సర్వే తేదీలను అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిపారు. అలాగే ఒకే బూత్ లో 1200 మంది పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ బూత్ లను గుర్తించి మరొక క్రొత్త పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల తరపున ఒక బూత్ లెవెల్ ఏజెంట్ (బి.ఎల్.ఏ) ఉండేలా చూసుకొని ఎన్నికల సంబంధిత కార్యక్రమాలకు సిబ్బందితో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీ వెంకటేశ్వర్లు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల సిబ్బంది సీనియర్ సహాయకులు శ్రీప్రియ, కంప్యూటర్ ఆపరేటర్ మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు మరువలేనివి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగస్టు 6 :తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్, సమ సమాజ స్థాపనకై ప్రాణం పోయే వరకు పోరాడిన ప్రజా యుద్ధనౌక గద్దర్ త్యాగాలు అజరామరమని జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి కొనియాడారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున ఆచార్య జయశంకర్ 92వ జయంతి, ప్రసిద్ధ గాయకుడు గద్దర్ 2వ వర్ధంతి పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో, జన జాగృతి కళా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేడం లింగమూర్తి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వెనుకబాటుతనానికి, నిర్లక్ష్యానికి గురి అవుతున్న తెలంగాణ ప్రాంతం అన్ని రంగాలలో ప్రగతిని సాధించి అభివృద్ధి చెందాలని ఆశించిన వారు జయశంకర్, గద్దర్ అని అన్నారు. తెలంగాణ సర్వతోముఖ అభివృద్ధి కోసం వాళ్లు నిరంతరం ఆకాంక్షించారని అన్నారు. వారి ఆశయాలను మనందరం కొనసాగించాలని, సమసమాజ నిర్మాణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు అందరం భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ముక్కెర సంపత్ కుమార్, కవి నాదమునుల రామారావు, సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు, బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు మార్క అనిల్ గౌడ్, కొత్తపల్లి సత్యనారాయణ, జేఏసీ నాయకురాలు కోడూరి శ్రీదేవి, బోయిని రాజమల్లయ్య, బూరుగు కిష్టస్వామి, గట్టు రాములు, సతీష్, బైరి శ్రీను, ఇజ్జగిరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘ కమిషనర్ టి. మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేనేజర్ సంపత్ రావు, మునిసిపల్ అధికారులు,వార్డ్ అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జయశంకర్ జయంతి వేడుకలు

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ పోరాట ఉద్యమంలో ఎనలేని కృషి చేశారన్నారు. తెలంగాణకు రావలసిన నీళ్లు, నిధులు, నియామకాలు గురించి పరిశోధించి తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాన్ని అన్నివర్గాల వాళ్లకు అర్థం అయ్యేలా జయశంకర్ చేసిన విశేష కృషిని గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చరిత్ర విభాగం అధ్యాపకురాలు డాక్టర్ ఈ. అనిత నిర్వహించారు. వక్తలు జయశంకర్ తెలంగాణ ఉద్యమంలో నిర్వహించిన ప్రముఖ పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ వి. అనిల్ కుమార్, డాక్టర్ ఇందిర నైనాదేవి, విజయ, డాక్టర్ షబీ ఫాతిమా, డాక్టర్ చంద్రమౌళి, కుమారస్వామి, రాజ్యలక్ష్మి, శ్రీనివాస్, పర్శరాము, ఇతర బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# లిటిల్ చాంపియన్ ట్రోఫీ కైవసం

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్ ఆగష్టు6 విజన్ ఆంధ్ర : మిర్యాలగూడ పట్టణం లోని ఎన్ ఎస్ పి క్యాంపు గ్రౌండ్ లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లిటిల్ ఛాంపియన్ ట్రోఫీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ విద్యార్థులు ఫైనల్ చేరుకొని విజయం సాధించి ట్రోఫీని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు. ట్రోఫీలో అద్భుతంగా ప్రదర్శన కనబరిచిన పాఠశాల విద్యార్థులు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ యోగిరామ్,మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ సాయి కిరణ్ అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్,స్వామి,ఉపేందర్, ముంతాజ్ బేగం,తావూరియా, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని,స్పందన,బేబీ రాణి, జానయ్య లక్ష్మయ్య, జంగయ్య,మీనా,భవాని, సీమ,నస్రీన్,పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ పనులు పూర్తయ్యేది ఎప్పుడో

## ..సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఆగస్టు06(విజన్ ఆంధ్ర)

నిడమనూరులోని నల్లచవుట చెరువు పై గత ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయని,గత తొమ్మిది సంవత్సరాలుగా పనులు కొనసాగిస్తూ,నిడమనూరు ప్రజల ఆశలపై నీళ్లు చల్లుతున్నారని, మినీ ట్యాంక్ బండ్ ఎప్పుడు పూర్తి చేస్తారో ప్రజలకు చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చెరువును సందర్శించి గతంలో గడిచిపోయిన పనుల పురోగతిని పరిశీలించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో 2016 సంవత్సరంలో ఆరున్నర కోట్ల బడ్జెట్తో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి పూనుకొని 9 సంవత్సరాలు పూర్తి అయినప్పటికి పూర్తి చేయలేకపోయిందని అన్నారు.గత ప్రభుత్వ ఆర్భాటంగా మినీ ట్యాంక్ బండ్లకు ఆదేశాలు జారీ చేసి,టెండర్లను పిలిచి తను ప్రారంభించినప్పటికీ ఏండ్లకేన్లు కాలయాపన చేస్తూ పనులను సాగించారని, సదర్ కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం కారణంగా పనులు మధ్యలోనే ఆపేశారని, చేసిన పనులు కూడా నాశరకంగా, అసంపూర్తిగా ఉన్నాయని వారన్నారు.రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాల్సిన మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు ఏళ్ళు గడుస్తున్నా కూడా పూర్తి కాకపోవడంతో నిడమనూరు ప్రజలు నిరాశతో ఉన్నారని, వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని మిగిలిపోయిన పనులను తిరిగి తిరిగి ప్రారంభించి పూర్తి చేసి ప్రజల కలలు సహకారం చేయాలని అందుకు ప్రస్తుత ప్రభుత్వం రావాల్సిన నిధులను మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,మండల కార్యదర్శి కందుకూరు కోటేష్,కత్తిలింగారెడ్డి,దుబ్బ రామచంద్రయ్య, జటావత్ రవి నాయక్,మలికంటి చంద్రశేఖర్,విజమూరు శివ,తోటపల్లి బాల నారాయణ,ముత్యాల కేశవులు,విజమూరు పుల్లయ్య,కోదండ చరణ్ రాజ్,బొడ్డ లింగ య్య,బొచ్చు యేసు తదితరులు పాల్గొన్నారు.

### కాలు బాబా బండారంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

బజార్ హత్నూర్,ఆగస్టు 06, ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని మంజిరామ్ తాండ గ్రామంలో అనేక సంవత్సరాలుగా ప్రతీ శ్రావణ మాసంలో నిర్వహించే కాలుబాబా బండారా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్వాల ముఖి దేవి ఆలయాన్ని దర్యావ్ సింగ్ మహారాజ్ మరియు నాయకులతో కలిసి దర్శించుకున్నారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారులి

# వసతి గృహాల నిర్మాణం ఆలస్యం చేస్తే ఆందోళనకు సిద్ధం






## : ఎస్ఎఫ్ఐ హెచ్చరిక

చేవెళ్ల,ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర): నూతన వసతి గృహాలు నిర్మించకపోతే తీవ్ర పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ లు అన్నారు. ప్రభుత్వ ఎస్సీ బాలికల, బాలుర కళాశాలలకు నూతన వసతి గృహాలు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో బుధవారం చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయం ఎదుట భారీగా ధర్నా నిర్వహించి ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... 2018లో మంజూరైన వసతి గృహాలు ఇప్పటివరకు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న అద్దె సరిపోకపోవడం వల్ల భవన యజమానులు సహకరించడం లేదని, దీనివల్ల హాస్టల్స్ మూతపడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ పరిస్థితులు విద్యార్థుల విద్యా హక్కును భంగపెట్టేలా ఉన్నాయని, ఇప్పటికే వసతి సౌకర్యాల లేమితో అనేకమంది ఫస్ట్ ఇయర్ విద్యార్థులు చదువు మానేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, శాశ్వత నూతన వసతి గృహాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే, అధికారులు సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే భవనాలు పూర్తి చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు యశ్వంత్, నాయకులు మాల చందు, మణి గౌడ్, భరత్, సాయిచరణ్, వినీత్, సన్నీ గౌడ్, రాము, అభిరామ్, విష్ణు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రానికి ప్రాణం పెట్టిన నాయకుడు జయశంకర్ సార్

## - పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి



చేవెళ్ల,ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర): ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి ఆగిరెడ్డి, దేవర సమతవెంకట్ రెడ్డి, స్థానిక నాయకులతో విశ్వకర్మ సంఘం నాయకులతో కలిసి చేవెళ్లలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలు మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. ఆయన త్యాగాలను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్రానికి ప్రాణం పెట్టిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ కలను సార్థకం చేయడమే మనందరి బాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్ చారి, ఆనంద్ చారి, శేఖర్ చారి, రాజుచారి, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ ఉత్పత్తుల వినియోగంతో దేశ ఆర్థిక అభివృద్ధి

## స్వదేశీ జాగరణ్ మంచ్ జిల్లా కన్వీనర్ భూనూరి మహేందర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 06 ( విజన్ ఆంధ్ర ) : స్వదేశీ ఉత్పత్తుల వినియోగంతో దేశ ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని స్వదేశీ జాగరణ్ మంచ్ జిల్లా కన్వీనర్ భూనూరి మహేందర్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపును స్వదేశీ జాగరణ్ మంచ్ స్వాగతిస్తోందని ఆయన తెలిపారు. 1991లో స్వదేశీ జాగరణ్ మంచ్ స్థాపించినప్పటి నుండి, స్వదేశీ భావజాలాన్ని ప్రజల్లో నాటుతూ, ఆచరణలోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. స్వదేశీ, స్వావలంబనలపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ ద్వారానే భారతం శాశ్వత అభివృద్ధి సాధించగలదని స్వదేశీ జాగరణ్ మంచ్ విశ్వాసం అని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ అనిశ్చితులు పెరుగుతున్న ఈ కాలంలో... వ్యాపార మార్గాలు, చెల్లింపు విధానాలు, కరెన్సీలు ఆయుధాలుగా మారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా, పాశ్చాత్య దేశాలు రక్షణాత్మక విధానాలు అవలంబిస్తూ అధిక పన్నులు, అన్యాయపూర్వక అడ్డంకులతో ప్రపంచ ఎగుమతులను అడ్డుకుంటున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు, చైనా వంటి దేశాలు అధిక ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించి అతి తక్కువ ధరలో, నాసిరకం వస్తువులను డంప్ చేస్తూ, మన తయారీ రంగాన్ని బలహీన పరుస్తున్నాయని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో స్వదేశీ ఆచరణ మన జాతీయ ప్రయోజనాలను కాపాడే ప్రధాన ఆయుధంగా మారిందన్నారు. విదేశీ వస్తువుల వినియోగాన్ని తగ్గించడం, ముఖ్యంగా చైనా, టర్కీ వంటి శత్రుత్వ దేశాల వస్తువులు, సేవలను బహిష్కరించడం, విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదువుకు బదులుగా భారత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, స్థానిక ఉత్పత్తులు, శిల్పులను ప్రోత్సహించడం వంటి చర్యలు అవసరం అని అన్నారు.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని

## ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# జంతర్ మంతర్ వద్ద ధర్నా

## ధర్నా లో పాల్గొని మద్దతు ప్రకటించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పర్స హన్మాండ్లు

గంభీరావుపేట ఆగస్టు 6 ( విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్రం లో బీసీ లకు విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థల ఎన్నికల లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లు ను కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేయాలని రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బుధ వారం రోజున ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ భారీ ధర్నా నిర్వహించింది,ఈ ధర్నా లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పర్స హన్మాండ్లు పాల్గొని మద్దతు ప్రకటించారు,ఈ సందర్భంగా పర్స హన్మాండ్లు మాట్లాడుతూ బీసీ ల రిజర్వేషన్ల పెంపు అంశం ఒక ఉద్యమం గా మారిందన్నారు, 42 శాతం రిజర్వేషన్ల ఉద్యమం గల్లీ నుండి ఢిల్లీ వరకు వ్యాపించిందని సాధించుకొని తీరుతామని పర్స హన్మాండ్లు అన్నారు,బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు కు బీజేపీ మద్దతు ఇవ్వకపోతే ఆ పార్టీకి ,ఆ పార్టీ బీసీ నాయకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పర్స హన్మాండ్లు హెచ్చరించారు,ఈ ధర్నా లో పాల్గొనేందుకు గంభీరావుపేట మండలం నుండి భారీగా నాయకులు తరలి వెళ్లారు.

# ఎస్బిఐ ఖాతాదారులు వ్యక్తిగత ప్రమాద బీమా పథకం వినియోగించుకోండి




## బాధితులకు ప్రమాద బీమా చెక్కులు అందజేత

మిర్యాలగూడ ఆగస్టు 06 విజన్ ఆంధ్ర : మిర్యాలగూడ ఎస్బిఐ అవంతిపురం బ్రాంచ్ నందు ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ వ్యక్తిగత ప్రమాద బీమా పథకం 2000/- ఇన్సూరెన్స్ పాలసీ కట్టిన వారికి సంవత్సరానికి 40 లక్షలు,1000/- కట్టినవారికి 20 లక్షలు ప్రమాద బీమా పథకం వర్తింపజేయును.ఇందులో భాగంగా రాయిని పాలెం నివాసి బూర నాగయ్య రోడ్డు ప్రమాదంలో మరణించినందున వారి భార్య స్రవంతి కి 20 లక్షల చెక్కు, జాల్ భాయ్ తండా నివాసి జరుపుల లింగు కరెంటు షాక్ ప్రమాదంలో మరణించినందుకు వారి భార్య మంగాకు పది లక్షల రూపాయలు చెక్కులు ఆర్ ఎమ్ నల్గొండ శివకృష్ణ బాబు చేతుల మీదుగా అందజేయడం జరిగినది.వారు మాట్లాడుతూ ఎస్బిఐ అవంతిపురం బ్రాంచ్ కు ఏరియా సంబంధించిన ఖాతాదారులకు,ప్రజలు 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వరకు ఈ భీమా వర్తించును.ఇందులో పాముకాటు, కరెంటు షాక్,రోడ్డు ప్రమాదం,తేలుకాటు భూకంపం, వరదల వల్ల ఈ బీమా వర్తించును అన్నారు.ఇందులో భాగంగా అవంతిపురం బ్యాంకు ఏరియా సంబంధించిన ఖాతాదారులు, ప్రజలు గాని వినియోగించుకోవాలని ఎస్బిఐ బ్రాంచ్ కోరడమైనది అన్నారు.ఈ కార్యక్రమంలో శివకృష్ణ బాబు ఆర్ఎం నల్గొండ,రాకేష్ కుమార్ బ్యాంకు మేనేజర్, నవీన్ కుమార్ క్యాషియర్, నాగార్జున ఏరియా మేనేజర్, కృష్ణ బి డి ఎం,రహరి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే గ్రామీణ ప్రాంతాల వికాసం



విజన్ ఆంధ్ర ఆగస్టు 06 భీమదేవరపల్లి : గ్రామీణ ప్రాంతాల వికాసం బీజేపీ తోనే సాధ్యమవుతుందని గ్రామాల్లో ప్రజల సంక్షేమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్ కోరారు.పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం మండలం లో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఇంటింటికీ వెళ్లి వివరించారు. కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య అశోకు వేణు సదానందం రమేష్ రాజు కుమారస్వామి మహేష్ సమ్మయ్య అఖిల్ శ్రీనివాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో బోథ్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## తలమడుగు, తాంసి, భీంపూర్ మండలాల సమస్యలు తెలుసుకోవడానికి వేదికగా ఆదిలాబాద్ లో క్యాంపు ఆఫీసు ఏర్పాటు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నివాసం తలమడుగు, భీంపూర్, తాంసి మండలాలకు దూరం అవుతున్న సందర్భంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గమనించిన .. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఆదిలాబాద్ పట్టణంలోని కైలాష్ నగర్ లో గల డి.ఆర్.డి.ఏ. గెస్ట్ హౌస్ ను బోథ్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు గా కేటాయించాలని కోరి బుధవారం ఆదిలాబాద్ లో బోథ్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ను మాజీ మంత్రి జోగు రామన్న తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ తాంసి, భీంపూర్, తలమడుగు ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వారికి దగ్గరగా ఆదిలాబాద్ పట్టణంలో క్యాంపు ఆఫీసు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

సౌన్ ఆగస్ట్ 6(విజన్ ఆంధ్ర) : మండల కేంద్రానికి చెందిన బీజేపి నాయకుల ప్రొపెసర్ జయ శంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జయశంకర్ ఫోటో పూలమాల వేసి కేక్ ను కట్ చేసినట్లు బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ముత్కపల్లి నరేష్ తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సేవలు మరువలేనివి అని ఆయన జీవితం మాలాంటి వారందరికీ స్ఫూర్తిస్తుందని వారి తెలంగాణకు చేసిన సేవలనుకొనియాడినారు. అనంతరం మిఠాయి లు పంచుకున్నారు.నాయకులు హరీష్ రెడ్డి, గడ్డం నర్సయ్య,రావుల రావులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి గోడ పత్రాలను విడుదల చేసిన ఆరోగ్య సిబ్బంది



సౌన్ ఆగస్ట్ 6(విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలో నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం హెచ్ఐవి పై అవగాహన సదస్సు నిర్వహించారు.. ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి విజయ్ కుమార్,డాక్టర్ వైష్ణవి జిల్లా ఎడిషన్ నియంత్రణ సంస్థ జిల్లా పర్యవేక్షకుడు అనిల్ కుమార్ లు సూచించారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సునీత, డిఎస్ఆర్సి కౌన్సిలర్ శ్రీనివాస్ ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మారెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పకడ్బందీగా నిర్వహిస్తున్న మహా సంపర్క్ అభియాన్

సౌన్ ఆగస్ట్ 6 (విజన్ ఆంధ్ర) : సౌన్ మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో మహా సంపర్క్ అభియాన్ ఇంటింటికి బిజెపి ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు అనే నినాదంతో కార్యక్రమాన్ని పకడిబందిగా బిజెపి నాయకులు నిర్వహిస్తున్నారు . మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో మండలంలోని గాంధీనగర్ గ్రామంలో మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి ప్రారంభించడు. అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ అదే క్రమంలో కేంద్రము లోని మోదీ సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి బిజెపి నాయకులను ఎన్నుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ ,నాగరాజు, మహేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి

మిర్యాలగూడ ఆగష్టు 06 విజన్ ఆంధ్ర : మిర్యాలగూడ పట్టణం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్ర సాధన రూపశిల్పి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పూలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అర్పించారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కి పలు సూచనలు చేస్తూ ఎప్పటికప్పుడు ఉద్యమ జ్వాలాన్ని నింపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి ఇలియాస్ ఖాన్ ఎండి షోయబ్ ,పూనాటి లక్ష్మీనారాయణ, దైవ వెంకటేష్ ,గుడిసె దుర్గ ప్రసాద్, చిట్టి పోలు వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జానకి రెడ్డి, సందేశ్ అంజన్ రాజు, తిరందాసు విష్ణు, మాలావత్ రవీందర్ నాయక్,

**చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ నేతలు**




ముని నాయక్, మన్నెం శ్రీనివాస్ రెడ్డి ,కొత్రపిడత లింగరాజు, పగిడిమర్రి నాగేంద్ర చారి ,గౌతమ్, జిడిఆర్ జానీ ,గౌటే కనకయ్య, పెరుమాళ్ళ శ్రీనివాస్, కొంచెం రాజ్ కుమార్, చిన్న నాయక్ ,షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్మాదాస్పదంగా మృతి చెందిన సౌమ్య (దేవమ్మ )శవానికి పోస్మార్టం పూర్తి

కొల్లాపూర్ ఆగస్టు 6 : (విజన్ ఆంధ్ర) : కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న ఎల్లూరు గ్రామానికి చెందిన తలారి రాముడు జటప్రోలు గ్రామానికి చెందిన దేవమ్మ (సౌమ్య ,వయసు35)లకు 2009లో వివాహం జరిగింది. వీరికి మూడు సంవత్సరాల పెద్ద కుమార్తె తో పాటు ఇటీవలే మరొక మూడు నెలల చిన్న కూతురు పుట్టింది .
మొదటి భార్య ఇటీవల డెలివరీ కావడంతో హైదరాబాదులో ఉన్న వాళ్ల అన్న వదినల వద్దకు వెళ్ళింది,గత రెండు రోజుల క్రితం అత్తవారింటికి వెళ్లిన మరుసటిరోజే అనుమాదాస్పద స్థితిలో మంగళవారం మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. సౌమ్య (దేవమ్మ 35),భర్త రాముడు డెలివరీ అయ్యి హైదరాబాదులో ఉన్న సౌమ్యను మూడేళ్ల తన రెండో పసిబిడ్డను భర్త రాముడు గత ఆదివారం రోజు హైదరాబాద్ నుండి నెల్లూరులో తన ఇంటి వద్ద ఒక ఫంక్షన్ ఉందని కార్లో ఎక్కించుకొని ఎల్లూరుకు ఆదివారం రోజు రాకుండా , సోమవారం తీసుకొచ్చాడు అని, మొదటి భార్య సౌమ్య మంగళవారం మధ్యాహ్నం అనుమాదాస్పదంగా మృతి చెందిందిన విషయాన్ని పెద్ద కూతురు తండ్రికి ఫోన్ చేసి చెప్పిందని అతను వచ్చి కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు తన చెల్లెలు సౌమ్య మృతికి భర్త రాముడే కారణమని మృతురాలి సోదరులు ఆరోపిస్తూ హైదరాబాదు నుండి సోమవారం ఇంటికి వెళ్తే మరి ఆదివారం ఎక్కడ ఉన్నారని అతని నిలదీస్తే సమాధానం అతడు చెప్పలేదని మృతురాలి సోదరులు మృతురాలి సోదరులు కుటుంబ సభ్యులతో కొల్లాపూర్ పోలీస్ స్టేషన్కు

**పోస్టుమార్టం అనంతరం దహన సంస్కారాల కోసం డెడ్ బాడీని కుటుంబ సభ్యులకు అప్పగించిన కొల్లాపూర్ పోలీసులు**

**భర్త నే మా చెల్లెల్ని చంపారని అనుమానం వ్యక్తం చేస్తూ మృతురాలి సోదరులు కొల్లాపూర్లో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**తన మొదటి భార్య సౌమ్యకు పిడ్స్ వచ్చి చనిపోయిందని చెప్పిన భర్త రాముడు**



వెళ్లి తలారి రాముడుపై ఆ కుటుంబ సభ్యులపై తమకు అనుమానం ఉందని మా చెల్లెల్ని భర్త రాముడి చంపి ఉండవచ్చు అని విచారణ చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదును అందుకున్న కొల్లాపూర్ ఎస్సై ఎల్లూరు గ్రామంలో రాముడు ఇంటి వద్ద ఉన్న సౌమ్య (దేవమ్మ) డెడ్ బాడీని కొల్లాపూర్ కు పోస్టుమార్టం కోసం తీసుకొచ్చారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని దహన సంస్కారాల కోసం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ విషయంపై కొల్లాపూర్ ఎస్సై వివరణ కోరగా భర్త రాముడుపై అనుమానాలు ఉన్నాయని మృతురాలి సోదరులు ఇచ్చిన కంప్లైంట్ మేరకు అనుమాదాస్పత మృతికింద కేసు నమోదు చేశామని, శవానికి పోస్టుమార్టం చేసి దహన సంస్కారాల కోసం కుటుంబ సభ్యులకి అప్పగించామని,ఈ మృతికి సంబంధించిన ఇంకా ఏవైనా మీతో ఆధారాలు ఉంటే కేసులో సెక్షన్లను మార్చి కేస్ నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

# మండల బంద్ విజయవంతం

**-స్థానిక ఎంఎల్ఏ కి ప్రజల సమస్య లు పట్టవా...**

**-రోడ్డు నిర్మాణానికి 100 కోట్లు నిధులు కేటాయించే వరకు పోరాటం ఆగదు..**

**-అత్యవసర రవాణాకు రోడ్లు గుంతలతో నరకం చూస్తున్న ప్రజలు...**

**సిపిఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశి**

వెంకటాపురం( నూగూరు) ఆగస్టు 06( విజన్ ఆంధ్ర ) సిపిఎం వెంకటాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంధు మండలాల్లోని ఏదిర, సూరవీ డు, అలుబాక, అంకన్నగూడెం వెంకటాపురం మండల కేంద్రంలో సంపూర్ణ బంధు నిర్వహించిన అనంతరం జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ మాట్లాడుతూ గత పది రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో రోడ్ల సమస్యపై నిరంతర పోరాటం కొనసాగుతుందని అందులో భాగంగానే ఈరోజు మండల బంధు నిర్వహించడం జరుగుతుందని, ఈ బందులో మండలంలోని వ్యాపారస్తులు ఉద్యోగులు విద్యార్థులు మేధావులు ప్రజలు సంపూర్ణ బంద్ నిర్వహించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సహకరించారని కానీ ప్రభుత్వం మాత్రం గత పది రోజులుగా జరుగుతున్న పోరాటం పట్ల సానుకూలంగా వ్యవహరించడం లేదని



ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు దళితులు బీసీలు ఇతర పేదలు రవాణా కోసం రోడ్లు బాగు లేక నానా అవస్థలు పడుతున్నారని అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ వెళ్లడానికి కూడా దారి లేక పేషెంట్లు నానా ఇబ్బందులు పడుతున్నారని అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రజలు కష్టాల్లో ఉంటే బాధల్లో ఉంటే ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేకు చీమకుట్టినట్లు అయినా లేదని అసలు ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఉన్నారా అనే డౌటు వస్తుందని వారు మాట్లాడుతూ ఉన్నారు. భద్రాచలం నుంచి గత నెల రోజులుగా బస్సులు రాక ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే ఆటోలలో ప్రయాణం చేయలేక నానా అవస్థలు పడుతున్నారని ,గత పది రోజులుగా చేస్తున్న పోరాటంతో కంటి తుడుపు చర్యలుగా బస్సులు పంపారని బస్ సర్వీస్ కొనసాగుతుందని నమ్మకం మాకు లేదని హనుమకొండ నుంచి వచ్చే సర్వీస్ లను యాకన్న గూడెం నడిపించాలని వారు మాట్లాడుతూ డిమాండ్ చేశారు రోడ్డు నిర్మాణానికి 100 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసేంతవరకు ప్రత్యక్ష ఆందోళన కొనసాగుతుందని అవసరమైతే అఖిల పక్షానికి పిలుపునిస్తామని సిపిఎం రాష్ట్ర నాయకత్వం సహకారంతో ముఖ్యమంత్రి మంత్రుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారు మాట్లాడుతూ ఉన్నారు ఏజెన్సీ ప్రాంతంలో ఇక్కడున్న వనరులను ప్రభుత్వాలు కాజేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వాటి నుంచే వచ్చే ఆదాయం మీద ఉన్న శ్రద్ధ ఇక్కడున్న పేద ప్రజలు ఆదివాసులు దళితులు, బీసీల మీద లేదని వాళ్ళ బాగోగులు పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదని ఇసుక ద్వారా వచ్చే ఆదాయాన్ని వాళ్ళ ఖజానాలో వేసుకొని పబ్బం గడుపుతున్నారని ప్రభుత్వాన్ని నడుపుకుంటున్నారని ,కానీ దాని నుంచి వచ్చిన వాటాను ఇక్కడ ప్రాంత ప్రజలకు ఖర్చు పెట్టేందుకు టిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏమాత్రం సుముఖంగా లేవని ఇసుక లారీల వలన మరొక 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లినవని అభివృద్ధి అవుతున్న దశలో జాతీయ రహదారులు విస్తరిస్తున్న ఈ దశలో నియోజకవర్గం నుంచి మండల కేంద్రాలకు రహదారులు ధ్వంసం అయ్యి వెనక్కి వెళ్లిన పరిస్థితి ఉందని 40 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే నాలుగు నుంచి ఐదు గంటలు పట్టే పరిస్థితి ఉందని ఇట్లాంటి ప్రయాణంతో ప్రజలు నానా నరకయాతన పడుతున్నారని అయినా ప్రభుత్వం స్పందించట్లేదని వారికి డబ్బుల మీద ఉన్న ఆశ ప్రజల మీద లేదని అర్థమవుతుందని వారు మాట్లాడుతూ ఉన్నారు .



# శ్రీ హేమచల ఫర్టిలైజర్ యజమాని అరెస్ట్

విజన్ ఆంధ్ర ఆగస్టు 06 : మండలంలో కమలాపురం గ్రామానికి చెందిన శ్రీ హేమచల ఫర్టిలైజర్ యజమాని వేమ సురేష్ అరెస్ట్ మృతుని భార్య కొమురమ్మ తెలిపిన పూర్తి వివరాలు మండలంలో కమలాపురం గ్రామం సుభాష్ చంద్రబోస్ కాలనీ కి చెందిన పరమాత్ముల సమ్మయ్య అనే రైతు ఏడు ఎకరాలు కౌలు పొలం ఆడ మగ నాలుగు సంవత్సరాల నుండి వ్యవసాయం చేసేవాడు అతనికి వ్యవసాయం పెట్టుబడి వేమ సురేష్ పెట్టేవాడు ఫర్టిలైజర్ పెట్టుబడి లెక్కలు చేయమంటే జాప్యం చేస్తూ జరుపుతూ నాలుగు సంవత్సరాలు పెట్టుబడి లెక్కలు ఒక్క సారి చేసి రైతు సమ్మయ్య కు ఒక లక్ష నాలుబై వేలు వస్తాయని చెప్పి నాలుగు రోజుల తరువాత లెక్కలు తప్పు జరిగాయి ఫర్టిలైజర్ కు నాలుగు లక్షలు అప్పు నీవే తెలవని అనడంతో మనస్థాపనికి లోనై సురేష్ ఫర్టిలైజర్ లో కలుపు మందు కొనుక్కొని కౌలు పొలంలోకి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు పక్కనే ఉన్నా రైతులు గమనించి హుటాహుటిన ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా సమ్మయ్య పరిస్థితి విషమించింది అని వరంగల్ ఏంజిఏం వెళ్ళమని వైద్యులు తెలుపగా వెళ్లే క్రమంలో మార్గ మధ్యలోనే మృతి చెందడని నా భర్త మృతికి శ్రీ హేమచల ఫర్టిలైజర్ యజమాని వేమ సురేష్ అని మృతుని భార్య కొమురమ్మ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన పిర్యాదు మేరకు ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన కమలాపురం గ్రామానికి చెందిన వేమ సురేశ్ తండ్రి లక్ష్మి నారాయణ 48 అనే వ్యక్తిని బుధవారం పోలీస్ లు అరెస్టు చేసి ములుగు కోర్ట్ నందు హాజరు పరుచగా జిల్లా కోర్ట్ న్యాయమూర్తి నిందితుడికి జ్యూడిసియల్ రిమాండ్ నిమిత్తం పరకాల సబ్ జైల్ కు పంపించడం జరిగింది అని ఎస్ఐ టీవిఆర్ సూరి ఓ మీడియా తెలిపారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సోనాల మండలం కోటకే గ్రామంలో కోళ్ల ఫారం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 06, (విజన్ ఆంధ్ర) ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలోని కోటకే గ్రామంలో నిర్మించిన కోళ్ల ఫారాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందించేందుకు , గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరిచేందుకు రూపొందించబడిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధిని పొందేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని. అన్నారు. ప్రభుత్వ సహకారంతో నూతన ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయిని అన్నారు. ఈ కోళ్ల ఫారం ద్వారా మహిళా స్వయం సహాయ సంఘాలకు ఉపాధి అవకాశాలు లభించడమే కాక, గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార భద్రతకు కూడా తోడ్పాటవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రవిందర్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్బి ఐ సేవలు అభినందనీయం... జిల్లా కలెక్టర్

**బంగారు గూడ ప్రాథమిక పాఠశాల సందర్శన**

**వాటర్‌ప్యూరిఫైయర్, బ్యాగ్ లు, షూస్ ల పంపిణి**

**అభ్యాసన సమర్థ్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్న కలెక్టర్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06 ,( విజన్ ఆంధ్ర) స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో నిర్మాణ్ ఫౌండేషన్ వారి సహకారంతో,బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బంగారు గూడ యందు బ్యాగులు, స్కూల్ కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివేటువంటి పేద విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నిర్మాణ్ సంస్థ వారి సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు త్రాగునీరు శుద్ధి చేసే వాటర్ ప్యూరిఫైయర్, ,అయిదు అల్మారాలు, 155 స్కూల్ బ్యాగులు ,155 జతల స్కూల్ షూస్ పాఠశాలకు ,2 హెచ్పీ కంప్యూటర్ లు ఒక మైక్ సెట్ ను, పాఠశాల బ్యాగులో పది నోట్బుక్కులు ఒక పెన్నుల ప్యాకెట్టు, ఒక పెన్సిల్ బాక్స్ ఒక పరీక్ష అట్ట ,ఒక లాంగ్ స్కేలు జామెంట్రీ బాక్స్ ,మరియు వాటర్ బాటిల్ కలవు. వీటన్నిటిని ఎస్బిఐ వారు విరాళంగా ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగాకలెక్టర్ 5 వ తరగతి గణిత పాఠ్యంశం ఉపాధ్యాయుడు బోధిస్తున్నపుడు గమనించి, వర్క్ బుక్ లను పరిశీలించి సంతృప్తి చెంది కొన్ని సలహాలు ఇవ్వడం జరిగింది..తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామచంద్రరావు, రీజినల్ మేనేజర్, ఆదిలాబాద్, లిడ్ బ్యాంకు మేనేజర్ ఉత్పల్ కుమార్,, బాలకృష్ణ ,మేనేజర్ (మానవ వనరులు), విద్యాశాఖ అధికారి కార్యాలయ సెక్టర్ అధికారులు , ప్రధానోపాధ్యాయురాలు గంగాదేవి, ఉపాధ్యాయులు రాజేశ్వర్, ప్రశాంత్, సుదర్శన్ విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు అడ్డాగా శ్రీ కాళేశ్వర దేవాలయం

మహాదేవపూర్ ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానం అవినీతిపరులకు అడ్డాగా మారిందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్ ఒక పత్రిక ప్రకటనలో విమర్శించారు...గత 30 ఏళ్లుగా ఆలయంలో తిష్ట వేసిన ఓ ఉన్నత ఉద్యోగి ఆలయ పరిపాలన వ్యవహారాల్లో చేతి వాటం ప్రదర్శిస్తు ఆలయ సొమ్ము స్వాహా చేస్తున్నాడని అన్నారు. గత కొద్ది రోజుల క్రితం జరిగిన సరస్వతి పుష్కరాలకు ప్రభుత్వం రూపాయల 35 కోట్ల నిధులను మంజూరు చేయగా వాటికి సంబంధించిన పనులలో భారీగా సొమ్ములు పర్సంటేజ్ రూపంలో తీసుకొని ఆలయ అధికారితో పంచుకున్నట్లు తెలిపారు. అలాగే ఆలయంలో ఈమధ్య జరిగిన అర్చక నియామకాల్లో సంబంధిత ఔత్సాహికుల నుండి ఉద్యోగాల పేరిట భారీగా డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. ఆలయానికి సంబంధించిన టెండర్లలో కూడా భారీగా అవకతవకలు చోటు చేసుకున్నాయని ఆలోపనులు వెల్లివిచ్చుతున్నాయి . టెండర్లలో అన్ని బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉండగా ఆలయ ప్రాంగణంలో హోటల్ ల నిర్వహణకు టెండర్లు నిర్వహించకపోవడం ఏంటని ప్రశ్నించారు. టెండర్లు నిర్వహించకుండానే అక్రమ మార్గంలో ఆలయ అధికారులు రెన్యువల్ చేస్తున్నారన్నారు.ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగులలో సీనియర్లను కాదని జూనియర్లకు ప్రమోషన్లు ఏ విధంగా సాధ్యమవుతుందని పత్రికాముఖంగా ప్రశ్నించారు. ఆలయ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ఈ ఉద్యోగి పై దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆలయం ముందు మహాధర్నా చేపడుతామని హెచ్చరించారు.

# విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇన్వెస్టిచర్ వేడుక

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ బంగారిగూడలోని గర్ల్స్-1లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలో ఎంతో ఉత్సాహంగా ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమం కొత్తగా ఎన్నికైన విద్యార్థి మండలి సభ్యులు , నాయకులను అధికారికంగా ఏర్పాటు చేసింది, ఇది పాఠశాల యువ నాయకులుగా వారి ప్రయాణానికి నాంది పలికింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం. మనోహర్ రావు , జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ ఇతర అతిథులు, ఆదిలాబాద్ ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త, , టీ. ఎం.ఆర్ ఈ. ఐ .ఎస్.విజిలెన్స్ అధికారి ,జిల్లా విద్యా సమన్వయకర్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్చ్ పాస్ట్ బృందం అతిథులందరినీ హృదయపూర్వకంగా స్వాగతించింది. దీని తరువాత ప్రార్థన గీతం స్వాగత ప్రసంగం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది

జిల్లా కలెక్టర్ ఈ వేడుకలో ముఖ్యాంశం కొత్తగా ఎన్నికైన హెడ్ గర్ల్, అసిస్టెంట్ హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్లు, నలుగురు హౌస్ కెప్టెన్లకు సాషెస్ , బ్యాడ్జ్‌లను ప్రదానం చేయడం జరిగింది. ప్రతి విద్యార్థి నాయకుడు ప్రమాణం చేశారు, ప్రిన్సిపాల్ చేత ప్రమాణం చేయించారు, నిజాయితీ, విధేయత అంకితభావంతో సేవ చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు తమ తోటివారికి ఆదర్శంగా ఉండాలని, ఆరోగ్యంతో పాటు చదువు, కెరీర్‌పై దృష్టి పెట్టాలని, దేశానికి ఆదర్శంగా ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నిఖత్ జరీన్ వంటి క్రీడాకారులను గుర్తుచేశారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ అడుగుజాడల్లో పయనిద్దాం

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి**

మిర్యాలగూడ ఆగష్టు 06 విజన్ ఆంధ్ర : మిర్యాలగూడ పట్టణంలోప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి పురస్కరించుకొని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఎదురుగా ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఆచార్యుడి అడుగుజాడల్లో పయనిద్దాం పుట్టుక నీది,చావు నీది,బతుకంతా తెలంగాణది అంటూ ఉద్యమకారుల్లో చైతన్యం నింపిన గొప్ప మహనీయుడు జయశంకర్ సార్ అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త,ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అడుగుజాడల్లో పయనిద్దామని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర సాధనే తన శ్వాసగా జయశంకర్ సార్ జీవించారని అన్నారు. ఉద్యమాన్ని శాసించిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు.ఆయన ఇచ్చిన స్ఫూర్తి కారణంగా తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని చెప్పారు.కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు కొండోజు మల్లిఖార్జున చారి,గౌరవ అధ్యక్షులు సూరోజు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నర్సింగోజు రామాచారి, కోశాధికారి బంధన కంటి హనుమా చారి, ఉపాధ్యక్షులు బంధనకంటి నాగచారి, ముఖ్య సలహాదారులు శ్రీనివాసచారి, కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి నర్సిరెడ్డి,కొమ్ము శ్రీనివాస్, గంధం రామకృష్ణ,రవి నాయక్, గోవర్ధనా చారి, గోదాల జానకి రెడ్డి ఉబ్బ పెల్లి కాశయ్య, గొట్టిముక్కల లక్ష్మణ్, చక్రి నాయక్, మదనాచారి, రామాచారి, షేక్ ఖాసీం, మధు శంకర్, లక్ష్మీనారాయణ, కమిటీ కన్వీనర్ మట్టోజు వెంకటాచారి, పెంటపాటి వెంకన్న, విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు గడగోజు చంద్రశేఖర్, చేర్యాల వెంకటాచారి, మండలోజు సైదాచారి, పగిడిమర్రి గోవర్ధన చారి, లక్ష్మణ చారి, ఇనుగుర్తి గోవర్ధనాచారి,కార్పెంటర్ యూనియన్ బాడీ సభ్యులు, కార్పెంటర్ సీనియర్ మేస్త్రీలు దేవేంద్ర చారి, సత్యనారాయణ చారి, బ్రహ్మాచారి, యాదగిరి కార్పెంటర్ యూనియన్ పెద్దలు,ప్రజాసంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు



## సేవాదళ్ అధ్యక్షునికి ఘన సన్మానం



ముధోల్:ఆగస్టు06( విజన్ ఆంధ్ర) : మండలంలోని అష్ట గ్రామానికి చెందిన సేవాదళ్ ముధోల్ మండల అధ్యక్షులు కనకా పురం అనిల్ కు బుధవా రం మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షులు రావుల గంగారెడ్డి, నాయకులతో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ భోస్లే నారాయణరావు పటేల్, పార్టీ పెద్దలు తనపై నమ్మకంతో మండల సేవాదళ్ అధ్యక్షుని గా ఎన్నుకోవడం జరిగింద న్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతానని కాంగ్రెస్ పార్టీ అందజేస్తున్న సంక్షేమ పథకా ల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మం డల కాంగ్రెస్ పార్టీ యువ నా యకులు రావుల శ్రీనివాస్,స త్యభాస్కర్, మినాజ్ తో పాటు తదితరులు ఉన్నారు

## మైనర్లకు వాహనాలను ఇవ్వరాదు

ముధోల్:ఆగస్టు06( విజన్ ఆంధ్ర) : మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని నారీశక్తి మహిళ పోలీసులు అన్నారు. బుధవారం తానూర్ బైపాస్ రహదారి వద్ద వాహనాలను తనిఖీ లు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై బిట్ల పెర్సిస్ మాట్లాడుతూ.. ద్విచక్రవాహనదారులు హెల్మె ట్ ను ధరించాలన్నారు. వాహ నదారు లు డ్రైవింగ్ లైసెన్స్ ను కలిగి ఉండాలన్నారు. వాహనా లకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను, ఇన్సూరెన్స్ లను కలిగి ఉండాలని సూచించారు. మైనర్లకు వాహనాలను ఇవ్వ కూడదని సూచించారు ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించి పోలీసులకు సహక రించాలన్నారు. ఈ వానాల తనిఖీల్లో ఏఎస్సై యశ్వంత్, నారి శక్తి మహిళ పోలీసులు రాజమణి, విజేత తదితరులున్నారు



# సర్పంచులు లేక గ్రామాల్లో పెరిగిన నిర్లక్ష్యం?

### ఫేక్ అటెండెన్స్ పై నిర్మల్లో ఉక్కుపాదం.....

### ఐదుగురు కార్యదర్శుల సస్పెన్షన్, 83 మందికి షోకాజ్ నోటీసులు

గ్రామ కార్యదర్శులు సస్పెన్షన్ పై ప్రత్యేక కథనం

విజన్ ఆంధ్ర : నిర్మల్, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : నిర్మల్ జిల్లాలో 18 మండలాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు చేసిన ఫేక్ అటెండెన్స్ అక్రమాలపై పంచాయతీ రాజ్ శాఖ తీవ్ర చర్యలు చేపట్టింది. ఈ వ్యవహారంలో ఐదుగురు కార్యదర్శులను సస్పెండ్ చేయగా, 83 మందికి షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. అంతేకాకుండా, ఈ అక్రమాలను పర్యవేక్షించడంలో విఫలమైనందుకు ఎనిమిది మంది మండల పరిషత్ అధికారులకు (ఎంపీటీసిలకు మెమోలు ఇచ్చారు. ఈ చర్యలు తెలంగాణలో ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం ఎంత విబద్ధతతో ఉందో స్పష్టం చేస్తున్నాయి. ఇంత జరుగుతున్న జిల్లా అధికారులు కూడా నిర్లక్ష్యంగా ఉన్నారని పలువురు అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. తనిఖీల పేరుతో జిల్లాలో పర్యటిస్తున్న జిల్లా పంచాయతీ అదికారుల నిర్లక్ష్యమే కారణమని పలువురు అంటున్నారు. ఇంత నిర్లక్ష్యం జరుగుతున్న ఎందుకు చర్యలు చేపట్ట లేకపోయారో వివారణ ఇవ్వాల్సింది కూడా (డిపిఓ) జిల్లా పంచాయతీ అధికారి పై ఉంటుందని పలువురు ప్రశ్నస్తున్నారు.

డీఎస్ఆర్ యాప్, ఫేసియల్ రెజ్మోషన్ అడిట్తో వెలుగులోకి అక్రమాలు

తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ ప్రవేశపెట్టిన డైలీ సాలిటేషన్ రిపోర్ట్ (డి. ఎస్ ఆర్ )యాప్ ద్వారా ప్రతిరోజూ ఉదయం 7 గంటలకు జియో–ట్యాగ్ చేయబడిన ఫోటోలతో కార్యదర్శులు తమ హాజరు నమోదు చేయాలి. ఈ యాప్ ద్వారా గ్రామాల్లో పారిశుధ్య పనుల పర్యవేక్షణ, సిబ్బంది హాజరును సారదర్శకంగా నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ, కొందరు కార్యదర్శులు ఈ నిబంధనలను ఉల్లంఘించి, నకిలీ ఫోటోలను అప్లోడ్ చేశారు. ఫేసియల్ రికగ్నిషన్ అడిట్ ద్వారా ఈ అక్రమాలు బయటవడ్డాయి .ఆడిట్లో, కార్యదర్శులు తమ ఫోటోలకు బదులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేర్కర్ ఫోటోలు, ఖాళీ కుర్చీలు, షర్ట్ లేస్ సెల్ఫీ వంటివి అప్లోడ్ చేసినట్లు తేలింది. ఇది వారి నిర్లక్ష్యాని బాధ్యతారాహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ సృజన ఆదేశాల మేరకు, నిర్మల్ జిల్లా కలెక్టర్ ఈ చర్యలు తీసుకున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై భారతీయ న్యాయ సంహిత కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, మోసం, సైబర్ నేరాలకు సంబంధించిన చట్టాల కింద కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తున్న కార్యదర్శులో అలాంటి చర్యలకు పాల్పడటం గ్రామస్తులలో అవేదనను కలిగించింది. అభివృద్ధి పనులు మందగించాయని వాపోతున్న గ్రామస్తులు, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సస్పెండైన కార్యదర్శుల వివరాలు.

నిర్మల్ జిల్లాలోని అయ్యా మండలాలలో సస్పెండ్ అయిన ఐదుగురు పంచాయతీ కార్యదర్శులు వివిధ మండలాలకు చెందినవారు– లక్ష్మణ చందా మండలం– 1, సోన్ మండలం– 2, కడెం మండలం – 1 నిర్మల్ మండలం – 1. ఈ చర్యలు భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలను నిరోధించగలవని అధికారులు బావిస్తున్నారు. అయితే, సర్పంచులు లేని గ్రామాల్లో పర్యవేక్షణ లోపాన్ని ఇది స్పష్టంగా చూపుతోంది. గ్రామాల్లో పాలనను మెరుగుపరచడానికి ప్రభుత్వం మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ ఘటన నిరూపిస్తోంది.....

## కొముురం భీం సూపర్ జిల్లా కేంద్రంలో మాజీ ఎంపీ, ఎమ్మెల్లే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ప్రెస్ మీట్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 09, (విజన్ ఆంధ్ర) : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రాయి సెంటర్ భవనంలో రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయంబాపురం ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన భారీ ర్యాలీ భహిరంగ సభ ను అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవన్నీ పురస్కరించుకొని నిర్వహించడం జరుగుతందని, దీనిని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. అన్ని ఆదివాసీ సంఘాల నాయకులు హాజరై ఆదివాసీ సమస్యలు పరిష్కరించే దిశగా సాగాలన్నారు. ఆదివాసీ సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి



పరిష్కారం చేస్తానన్నారు. అనంతరం రాజ్ గోండ్ సేవ సమితి నాయకులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

### జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే రహదారులపై ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం చేయాలి

కడప,ఆగస్టు 6: (విజన్ అంద)రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను జిల్లాలో మరింత కఠినతరం చేసి. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ హాలులో జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం చేయాలని అధికారులను,ఆదేశించారు. ప్రధాన రహదారుల్లో డివైడర్లను బ్రేక్ చేసివాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను పాటించాలన్నారు. ఎన్ఫోర్స్ మెంట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడయినా ప్రమాదాలు సంభవించకుండా చూడాలన్నారు ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి,వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మలుపుల వద్ద బ్యారికెడ్, స్టావర్స్, ప్రమాద సంకేత సూచికలనుపొందుపరచాలన్నారు. జాతీయ రహదారుల్లో రోడ్డు సేఫ్టీ కన్సల్టెంట్ ను నియమించుకుని రోడ్డు ప్రమాదాల పై అనాలిసిస్ చేసి ప్రమాదాలనుఅరికట్టాలన్నారుఅలాగే స్పీడ్ లిమిట్ డిస్ప్లే బోర్డ్స్ లను ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్,సీట్ బెల్ట్ లేకుండా వాహనం నడపడం, పరిమితికి మించి ఆటోలు నడపడం, బస్సులు ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు ట్రాన్స్ పోర్ట్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో అంతర్ జిల్లా సరిహద్దుల చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు గువ్వల చెరువు ఘాట్ రోడ్డు ప్రమాదాలపై టోల్ గేట్ ల వద్ద పాంప్లేట్ ముద్రించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గువ్వల చెరువు ఘాట్ దిగే మలుపు వద్ద రోడ్డును విస్తరించాలన్నారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు ఫైల్ చేయాలన్నారు పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్, అధిక జన సంచార ప్రాంతాల్లో రోడ్డు భద్రతా చర్యల్లో ఆయా మున్సిపల్ కమిషనర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం రూల్స్ అతిక్రమించే వారిపై ఫైన్లు, కేసులు నమోదు చేయాలన్నారు. అన్ని విద్యా సంస్థల్లో రహదారుల భద్రతకు అవసరమైన నియంత్రణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు, నియమ నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కమిటీ సభ్యులైన రోడ్ సేఫ్టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జి.వి రమణ వైద్య ఆరోగ్యశాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు విద్యుత్ శాఖల ఎస్.ఈ.లు,మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు,కమీటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో మేజర్ డ్రైన్లను పరిశీలించిన కమిషనర్

చిత్తూరు, ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర): చిత్తూరు నగరపాలక పరిధిలోని మేజర్ మురుగునీటి కాలువలను కమిషనర్ పి నరసింహ ప్రసాద్ పరిశీలించారు. బుధవారం ఉదయం కమిషనర్ ఎమ్మెస్సార్ సర్కిల్, కట్టమంచి, దర్గా సర్కిల్, వినాయక పురం తదితర ప్రాంతాల్లో మేజర్ మురుగునీటి కాలువలను పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా ఎమ్మెస్సార్ సర్కిల్ వద్దనున్న మేజర్ డ్రైన్ నుంచి వర్షాలు కురిసే సమయంలో నీరు భారీగా రోడ్డుపైకి వస్తుందని.. ఇందుకు ప్రత్యామ్నాయం చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు దర్గా సర్కిల్ నుండి వస్తున్న మేజర్ డ్రైన్ నుంచి నీటిని మళ్లించడానికి కల్వర్టర్ నిర్మాణానికి పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డ్రైన్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, నీటి ప్రవాహాలకు అడ్డులేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.పి. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, డీఈ శ్రావణి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

# చిత్తూరులో కట్టమంచి నందు హైరోడ్డు విస్తరణ



చిత్తూరు, ఆగస్టు 06 ( విజన్ ఆంధ్ర ): జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మార్గనిర్దేశంలో..కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ వారి ఆదేశాల మేరకు చిత్తూరు నగరంలో హైరోడ్డు విస్తరణలో భాగంగా కట్టమంచి వద్ద ఉన్న ప్రైవేటు స్థలం యొక్క భవనము ను భవన యజమాని యొక్క అంగీకారంతో హై రోడ్డుకు కావలసిన 100 అడుగుల స్థలాన్ని అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర ఆధ్వర్యంలో జెసిబి సహాయముతో తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమములో టౌన్ ప్లాన్ సూపర్వైజర్, టీబీపీవోలు, ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

# ..ల్యాండ్ క్రాఫ్ట్ వెంచర్ ఐఐటి ఎండీ ఎన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు

అందోల్ /సంగారెడ్డి ఆగస్టు 06(విజన్ ఆంధ్ర ):సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్ పల్లి గ్రామానికి చెందిన సి.టు తెలంగాణ న్యూస్ స్థాపర్ రిపోర్టర్ వై.అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు హైదారాబాద్ పట్టణంలో ల్యాండ్ క్రాఫ్ట్ వెంచర్ ఐఐటి లో ఘనంగా జరిగాయి.అనంతరం వెచ్చర్ యజమాని ఎన్.శ్రీనివాస్ కేక్ కట్ చేసి వేచర్ లో పని చేసే తన మిత్రులతో ఉల్లాసంగా ఒక్కరిని ఒక్కరు కేక్ తినిపించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయనను ఆశీర్వదించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజులు వేడుకలు మరెన్నో జరుపుకొని సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు



# కూటమి ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం సాధ్యం

**చేనేతలకు అండగా ఏ.పీ.సియం చంద్రబాబు**

**నేటి నుంచి నేతన్నకు ఉచిత విద్యుత్ పథకం అమలు**

**125 కోట్లతో 50 వేగ మగ్గాలు,..50 వేల మరమగ్గాలకు లబ్ది**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

చిత్తూరు (ఢిల్లీ), ఆగస్టు ( విజన్ ఆంధ్ర ) : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితోనే పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు.. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఓ వైపు ఏపీ హక్కులు,ప్రయోజనాలు...,
మరో వైపు చిత్తూరు పార్లమెంటు అభివృద్ధికి కావలసిన సంస్కరణల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల హామీ మేరకు, చేనేతల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, ఏ.పీ సర్కార్ ఆగస్టు 7 నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనున్న దరిమిలా రాష్ట్ర ప్రభుత్వ కృషిని బుధవారం ఓ ప్రకటనలో కొనియాడారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఇప్పటికే చేనేతల అభ్యున్నతికి పాటు పడుతున్న కూటమి ప్రభుత్వం.., నేటి నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు పరచి.., నేతన్నలకు దన్నుగా నిలవనుందని చెప్పారు. అంతేకాకుండా మగ్గాలకు 200 యూనిట్లు.., మరమగ్గాలకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ను అందించి వారి జీవితాలలో వెలుగులు నింపనుందని తెలియజేశారు. 125 కోట్ల రూపాయలు వెచ్చించి, ఉన్నత ఆశయంతో అమలు పరస్తున్న ఈ పథకం ద్వారా 50 వేగ మగ్గాలు..,15 వేల మర మగ్గాల వారికి లబ్ది చేకూర్చనుందని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో నిరుపేద లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారనీ చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆలోచనల నుంచి ఉద్భవించిన పి4 పథకానికి అత్యంత ఆదరణ లభించడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ పథకానికి సంబంధించి సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపుకు స్పందించి పలువురు ముందుకు రావడం ..,పి4 పథకం సామాజిక కోణాన్ని తెలియజేస్తోందన్నీ..,ప్రజలు ప్రశంసలందుకుంటోదన్నారు.



# 'జలకన్య' లో కనీస వసతులు కరువు

**-కేవలం ప్రవేశం కొరకే వంద రూపాయలు వసూలు చేస్తున్న నిర్వాహకులు**

**-ఐదు సంవత్సరాల పిల్లలకు సైతం వంద కట్టాల్సిందే**

**-చూచి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికార యంత్రాంగం**




అనంతపురం రూరల్, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): జిల్లాలో మొట్టమొదటిసారిగా జలకన్య ఎగ్జిబిషన్ అన్ని అంగులతో ప్రజలకు కనపరుస్తున్నామని గొప్పలుగా ప్రచారాలు నిర్వహించారు ఆ ఎగ్జిబిషన్ నిర్వాహకులు. అయితే వారు చెప్పిన ఆ గొప్పలు కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని ఇందులో ప్రత్యేకతలు పెద్దగా లేదని స్థానికులు వాపోతున్నారు. కేవలం ఎగ్జిబిషన్లోకి ప్రవేశించాలంటే ఐదు సంవత్సరాలు మొదలుకొని పెద్దవారి వరకు వంద రూపాయల ప్రవేశ టికెట్ కొనుగోలు చేస్తేనే తప్ప లోపలికి అనుమతించలేని పరిస్థితి నెలకొంది. లోపల కూడా రంగురంగుల దీపాలతో ప్రజలను ఆకర్షితులను చేసి మితిమీరిన రేట్లు వసూలు చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని జాతీయ రహదారి ఆనుకొని ఉన్న రుద్రంపేట పంచాయితీ సబ్ రిజిస్టర్ కార్యాలయంకు పక్కనఉన్న ప్రాంగణంలో ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత ఏ ఒక్క అధికారి కూడా కనీసం పర్యవేక్షణ చేసిన పాపాను కూడా పోలేదని సమాచారం. ఈ జలకన్య ఎగ్జిబిషన్ లోని లోటుపాట్లను నిర్వాహకులు వసూలు చేస్తున్న ధరల వివరాలను క్షుణ్ణంగా మరో సంచికలో పాఠకులకు వివరంగా తెలియజేస్తాము.

# లాపరోటమీ విత్ కోలాస్టమి(స్టోమా) విజయవంతం

**శస్త్ర చికిత్స వివరాలు వెల్లడించిన వెల్నెస్ ఆసుపత్రి వైద్యులు**



నిజామాబాద్ ఆగస్టు06:(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో మూడు రోజుల బాబుకు వెల్నెస్ ఆసుపత్రిలో అరుదైన కోలస్టమి లాపరోటమీ శస్త్ర చికిత్స ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దేవేందర్ వివరించారు. ఈ మేరకు బుధవారం నగరంలోని వెల్నెస్ ఆసుపత్రి ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్నెస్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం కు చెందిన గంగా ప్రవళిక జులై 25 వ తేదీ డెలివరీ అయి జులై 28వ తేదీ వెల్నెస్ ఆసుపత్రికి పుట్టినప్పటి నుండి మోషన్ రాకపోవడం తో వచ్చారన్నారు. బాబుకు అన్ని రకాల పరీక్షలు చేశాక ఇంత స్ట్రైనల్ అబ్స్ట్రక్షన్ చిన్న పేగులో దూరదంతో కడుపులో నొప్పితో పాటు యూరిన్, స్టోల్ సమస్య ఏర్పడుతుందన్నారు.లాపరోటమీ అనేది ఉదర అవయవాలను యాక్సెస్ చేయడానికి ఉదరంలోకి కోత పెట్టడం, అయితే కొలోస్టమీ అనేది మలం బయటకు వెళ్లడానికి పెద్దప్రేగులో ఓపెనింగ్ (స్టోమా)ను సృష్టించే శస్త్రచికిత్సా విధానం . లాపరోటమీ అనేది ఒక సాధారణ శస్త్రచికిత్సా విధానం, అయితే కొలోస్టమీ అనేది ఒక నిర్దిష్ట రకమైన స్టోమా శస్త్రచికిత్స విజయవంతంగా వెల్నెస్ ఆసుపత్రి వైద్య బృందంతో నిర్వహించినట్లు తెలిపారు. 29వ తేదీ ఉదయం ఆపరేషన్ జరిగిన సమయం నుండి 24 గంటల అబ్జర్వేషన్లో పెట్టి, అందులో ఒక గంట వెంటిలేటర్ పై అన్ని రకాల చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు వైద్యులు తెలిపారు. వెల్నెస్ ఆస్పత్రి వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ మాట్లాడుతూ,జులై 28వ తేదీన బేబీ ఆఫ్ గంగా ప్రవళిక వాళ్లకి చాలా త్వరగా తమ వైద్యులు వాళ్లకు సరైన టైంలో రెస్పాండ్ అయ్యి సర్జరీ చేయడం జరిగింది. ఎమర్జెన్సీ సర్జరీ చాలా తక్కువ ఖర్చుతో అంతర్జాతీయ ప్రమాణాలతో మేము వైద్యం అందించే లక్ష్యంగానే నిజామాబాద్ వెల్నెస్ హాస్పిటల్ స్థాపించడం జరిగింది. ఎవ్వరైనా సరే నిజాంబాద్ ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వెన్నెల ఆసుపత్రిలో సేవలను వినియోగించుకోవాలని కోరారు. తమ హాస్పిటల్ డాక్టర్స్ వైద్యులు 24/7 అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అనస్థీషియా వైద్యురాలు శృతి శైని, బేబీ ఆఫ్ గంగ ప్రవళిక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
బేబీ ఆఫ్ గంగా ప్రవళిక విలేకరులతో మాట్లాడుతూ,పసరు వామిటింగ్ కంటిన్యూగా చేస్తూ, పుట్టినా నుండి మోషన్ రావడంలేదని సరైన సమయంలో వెళ్లి ఆసుపత్రికి రావడం జరిగిందని తక్షణమే స్పందించిన వైద్యులు తమ బాబుకు చికిత్స అందించి కాపాడారని ఆసుపత్రి వైద్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. హైదరాబాద్ వెళ్లకుండా నిజామాబాదులోనే వెళ్లిన శాసుపత్రిలో తక్కువ ఖర్చుతో తమ బాబును కాపాడి అప్పగించారని సంతోషించారు. ఆపరేషన్ హెడ్ హరికృష్ణ గౌడ్ మాట్లాడుతూ ,నిజామాబాద్ చుట్టుపక్కల చాలామంది పేద ప్రజలు ఉంటారని వారి కోసం నిజామాబాద్ లో తక్కువ ఖర్చులతో నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## కట్టడాలకు అనుమతి తప్పనిసరి –కార్యదర్శి ఫిదాయతుల్లా

అనంతపురం రూరల్, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): రుద్రంపేట పంచాయతీ పరిధిలో ఏ ఒక్క నిర్మాణం చేపట్టాలన్న తప్పకుండా పంచాయతీ అనుమతులు తీసుకోవాలని రుద్రంపేట మేజర్ పంచాయతీ కార్యదర్శి ఇదయతుల్లా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను పై అధికారులకు తెలియజేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా సిబ్బంది కూడా పంచాయతీలో అక్రమ నిర్మాణాల పై ప్రత్యేక నిఘా ఉంచాలని హిదాయతుల్లా సిబ్బందిని ఆదేశించారు.

## టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు,ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న నాశెట్టి సుమన్




నిజామాబాద్ ఆగస్టు04:( విజన్ ఆంధ్ర ) : బుధవారం ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్,టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకొని,టీఎన్జీవో కేంద్ర కార్యాలయం, హైదరాబాద్ నందు ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు హాజరై,.... ముందుగా జన్మదినాన్ని పురస్కరించుకొని,జిల్లా అధ్యక్షులు సుమన్ కుమార్ స్వయంగా రూపొందించి, గాయకుడు అష్టగంగాధర్ చే పాడిన పాటను నేడు మారం జగదీశ్వర్ చేతులమీదుగా ఆవిష్కరింపజేసిన అనంతరం ... టీఎన్జీవో నిజాంమాబాద్ జిల్లా పక్షాన దీక్ష వస్త్రంతో ఘనంగా సన్మానించి,డ్రై ఫ్రూట్ బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్,జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్,వీరితోపాటు టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం,రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,జిల్లా జాయింట్ సెక్రెటరీ జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి,ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, భీంగల్ యూనిట్ అధ్యక్షులు సృజన్ కుమార్,సర్వే స్పెషల్ యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు సూర్యప్రకాష్,సతీష్ కుమార్ తదితరులు హాజరైనరు.

# జయశంకర్ ఉద్యమం సజీవం

...మొదటి పేజీ తరువాయి...

ఫిల్మ్ అవార్డులను సినీ కళాకారులకు, సినీ ప్రముఖులకు అందించామని తెలిపారు.

అలాగే.. ఉమ్మడి ఏపీలో తెలంగాణ, ప్రజలు ఏవిధం గా నష్టపోయారో గణాంకాలతో ఎప్పటికప్పు డు వివరిస్తూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలపాటు సజీవంగా ఉంచిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సర్‌దేనని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బుధవారం జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. జయశంకర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమే శ్వాసగా, ధ్యాసగా, లక్ష్యంగా బతికారని, సకల జనుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారన్నారు. జయశంకర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని, ఆయన ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి భేష్

## రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ కితాబు

నిజామాబాద్ ఆగస్టు 06 :( నిజం ఆంధ్ర ) నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి భేషుగ్గా ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ జిల్లా యంత్రాంగం పనితీరును ప్రశంసించారు. ప్రత్యేకించి గడిచిన రెండు నెలల నుంచి ఇళ్ల నిర్మాణాలలో జిల్లా గణనీయమైన వృద్ధి సాధించిందని, రెండవ విడత ఇళ్ల మంజూరీ, గ్రౌండింగ్ లో ఆశించిన స్థాయి కంటే ఎక్కువ పురోగతి సాధించారని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిని, సంబంధిత శాఖల అధికారులను అభినందించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీపీ.గౌతమ్ బుధవారం నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి మండలం తిర్మన్ పల్లి, డిచ్పల్లి మండలం ఘన్ పుర్ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులను కలిసి ఉచితంగా ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపులు, మేస్త్రీల చార్జీలు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంటదివెంట బిల్లులు చెల్లిస్తున్నామని, త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై మున్సిపల్ కమిషనర్లు, ఎం.పీ.డీ.ఓలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో హౌసింగ్ ఎం.డీ గౌతం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల క్షేత్రస్థాయి పరిస్థితి గురించి ఒక్కో మండలం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎం.డీ కి వివరించారు. జిల్లా వ్యాప్తంగా 19,306 ఇళ్ళను కేటాయించాలని లక్ష్యం కాగా, 17,291 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. వాటిలో 9,360 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, 5,541 ఇండ్ల నిర్మాణాలు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని అన్నారు. వీటిలో 4,647 ఇండ్లు బేస్మెంట్ దశలో, 665 ఇండ్లు గోడల దశలో, 229 గృహాలు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని తెలిపారు. ఆయా దశల నిర్మాణాలను పరిశీలిస్తూ, లబ్ధిదారులకు వెంటవెంటనే బిల్లులు మంజూరు చేయడం జరుగుతోందని అన్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం అందిస్తూ, నిర్మాణ పనులు చేపట్టేలా అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 2,637 మంది లబ్ధిదారులకు రూ. 30.07 కోట్ల రుణాలు ఇప్పించామని, లబ్ధిదారులను తామే రుణం కోసం సంప్రదిస్తూ, కొత్త వారికి మహిళా సంఘాలలో సభ్యత్వం కల్పిస్తూ రుణ సదుపాయం వర్తించేలా చొరవ చూపుతున్నామని అన్నారు. ఫలితంగా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలకు ఆశించిన స్థాయిలో ముందుకు వస్తున్నారని తెలిపారు. అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నప్పటికి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సుముఖంగా లేని వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకుని, వారి స్థానంలో అర్హులైన ఇతరులకు ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య తలెత్తకుండా హౌసింగ్ అధికారులు తహసిల్దార్మ ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ఉచితంగా ఇసుక టోకెన్లు అందించాలని, ప్రభుత్వం నిర్ణయించిన మేరకే రవాణా చార్జీలు వసూలు చేసేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. దీనివల్ల ఇంటి నిర్మాణంలో లబ్ధిదారుల పైన ఎక్కువగా ఆర్థిక భారం పడకుండా ఊరటను అందించినట్లు అవుతుందని అన్నారు. కంకర, ఐరన్, సిమెంటు, ఇటుకలు ఇతర సామాగ్రి నిర్ణీత ధరలకే లబ్ధిదారులకు అందించేలా మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ చర్యలు తీసుకోవాలని, మేస్త్రీలు నిర్ధారిత రుసుమును మాత్రమే నిర్మాణ చార్జీల కింద తీసుకునేలా చూడాలన్నారు. ఇందిరమ్మ బిల్లుల చెల్లింపులకు ఎలాంటి నిధుల కొరత లేదని, వారం వారం లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో తలెత్తున్న సాంకేతిక సమస్యలను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరిగిందని అన్నారు. బ్యాంకు అకౌంట్ నెంబర్, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్, పేర్ల నమోదు వంటి వాటిలో తప్పిదాల కారణంగా బిల్లుల చెల్లింపులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉండడంతో ఆధార్ కార్డు ఆధారంగా చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు లింక్ అయి ఉన్న బ్యాంకు ఖాతాలోకి బిల్లు మొత్తం జమ అవుతుందని, వచ్చే వారం రోజులలోపు ఈ ప్రక్రియ అమలులోకి రానుందని ఎం.డీ గౌతమ్ వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టికి వచ్చిన పలు సాంకేతిక ఇబ్బందులను ఎం.డీ దృష్టికి తేగా, వాటిని తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అభయహస్తం కాలనీలో 4.32 ఎకరాల ప్రభుత్వ స్థలంలో జీం3 విధానంలో ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి లబ్ధిదారులకు అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ఇందిరమ్మ లబ్ధిదారులు అందరూ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా కృషి చేయాలని హౌసింగ్ ఎం.డీ గౌతమ్ సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, జెడ్పి సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, హౌసింగ్ జిల్లా పీ.డీ పవన్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ఈ.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీఓలు, హౌసింగ్ ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీజంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న రాష్ట్రయువజనకాంగ్రెస్ కార్యదర్శి జెర్రీ పోతుల అంజని




నేలకొండపల్లి ఆగస్టు 5 విజన్ ఆంధ్ర ప్రతినిధి తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చినపిలుపుమేరకు ఢిల్లీలో బీసీలకి42 మతంరిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బుధవారం జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జర్రిపోతల అంజని పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీలకు మొండి చేయి చూపిస్తుందని ఆయన ఆరోపించారు. బీజేపీ చెప్పిన మాట నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అంజని డిమాండ్ చేశారు. గతంలో కానీ ఇప్పుడు కానీ ముందు తరానికి బీసీలకు ఎస్సీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అంజని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణ చేయడంతో పాటు. బీసీలకు కూడా 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కట్టుబడి ఉందని దానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోకాలు అడుగుతుందని అంజని తీవ్రంగా ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను 80 శాతం పూర్తి చేసిందని మిగిలిన 20 శాతం కూడా త్వరలో పూర్తి చేస్తుందని ఆయన చెప్పారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల గురించి పట్టించుకోవడం మర్చిపోయిందని ఆయన ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కొరకు డిల్లీ పోరుబాటలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ ఆగష్టు06:(విజన్ ఆంధ్ర) ఈ రోజు దిల్లీలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కొరకు నిర్వహించిన డిల్లీ పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు... బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఈరావత్రి అనిల్,పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్,క్రమశిక్షణ కమిటీ మెంబర్ రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, మునిపల్లె సాయిరెడ్డి, ఈసా, సుమన్, సకినాల శివకుమార్, ఆకుల మహేందర్, బింగి మధు సుధాన్ మరియు తదితరులు పాల్గొన్నారు

# 42 శాతం బిసి రిజర్వేషన్లకు కేంద్రం మద్దతు తెలపాలి

## -వికారాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 06 ( విజన్ ఆంధ్ర ) : 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం మద్దతు తెలపాలని వికారాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 42 శాతం బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బీసీ కాంగ్రెస్ పోరు బాట నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు చేశారన్నారు. అదేవిధంగా పార్లమెంటులో కూడా బిల్లుకు ప్రధాని మోదీ సహకరించి బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మెంబర్ ఎర్రవల్లి జాఫర్, చాపల శ్రీనివాస్ ముదిరాజ్, గోవర్ధన్, బోయిని శివయ్య ముదిరాజ్, మందుల శ్రీనివాస్, వెంకట్ యాదవ్, వెంకటయ్య గౌడ్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడుతున్నా ఇందిరమ్మ కమిటీలు

## బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగస్టు 6 : హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు అవినీతికి పాల్పడుతున్నాయని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మండలాలలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు సభ్యులు పేర్లు సూచించిన వారికే అర్హుల జాబితాలో ఇందిరమ్మ ఇల్లు రావడం జరుగుతుందని, ఎంతో కొంత ముడుపులు ఇవ్వకపోతే ఇందిరమ్మ ఇండ్లు అన్ని అర్హతలు ఉన్నా వచ్చే పరిస్థితి నియోజకవర్గంలో లేదన్నారు. మంగళవారం రోజున చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన అంతడుపుల శ్రీనివాస్ అర్హుడు అయినప్పటికీ మొదటి జాబితాలో రెండవ జాబితాలో తన పేరు రాలేదన్నారు. ముడుపులు అందజేస్తే వచ్చేదన్నారు. ఇల్లు రాలేదని మనస్థాపంతో పెట్రోల్ తాగి ఆత్మహత్య చేసుకున్నారన్నారు. బుధవారం రోజున ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించి వివరాలు



తెలుసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఏమి జరుగుతుందో స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీఎస్పీ పార్టీ పక్షాన కోరారు. బాధితులకు న్యాయం చేయకపోతే తీవ్ర ఆందోళనలకు సిద్ధమని బీఎస్పీ పక్షాన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు ఎలగందుల శంకర్, హనుమంత్, పార్టీ అధ్యక్షులు వెల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నేత జయశంకర్ కు బిజెపి ఘన నివాళి

**- ఆచార్య జయశంకర్ కలలు కన్న తెలంగాణను నిర్మించేందుకు బీజేపీ కృషి**

**- చేవెళ్ల మున్సిపల్ భాజపా అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, మండలాధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్**

చేవెళ్ళ,ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ఉద్యమ పితామహుడు ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని బుధవారం చేవెళ్లలో బీజేపీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి సేవల్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల బిజెపి మున్సిపల్, మండలాధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, మున్నూరు శ్రీకాంత్ లు మాట్లాడుతూ... తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఆచార్య జయశంకర్ ఆశయాలను నెరవేర్చేందుకు భాజపా కట్టుబడి ఉందన్నారు. ఆచార్య జయశంకర్ విద్యారంగానికి, సామాజిక న్యాయానికి చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఆచార్య జయశంకర్ కలలు కన్న తెలంగాణను నిర్మించేందుకు బీజేపీ నిబద్ధంగా పని చేస్తోందని తెలిపారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని యువతకు సూచించారు. ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో నూతన తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి, బీజేవైఎం నాయకులు దేవుని శర్వలింగం, గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, చీర శ్రీనివాస్ యాదవ్, చేగూరి ప్రవీణ్ రెడ్డి, కృష్ణమోహన్, పత్తి సత్యనారాయణ యాదవ్, అర్రపల్లి అశోక్, ప్రకాష్, మల్గారి మధుకర్ రెడ్డి, జయశంకర్, జయసింహారెడ్డి, వడ్డే గని, గోవర్ధన్, బాల్ రెడ్డి, శివ, దామోదర్, రాఘవేందర్, కరికే శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటేష్ పాగ, రవి, విశ్వకర్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ఆగస్టు 6 ( విజన్ ఆంధ్ర )తెలంగాణ ఏర్పాటు కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో కేసీఆర్‌కు వెన్నంటి ఉండి, రాష్ట్రసాధనలో భాగస్వాములయ్యారని చెప్పారు. తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారని కొనియాడారు. జయశంకర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు.

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అర్పించిన మహోన్నత వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అన్నారు 1936ఆగస్టు 6న జన్మించిన జయశంకర్ 1956లోనే తెలంగాణ స్వరాష్ట్ర ఆవశ్యకతను గుర్తించి ఉద్యమం వైపు ఆకర్షితు లై. సిద్ధాంతాన్ని రూపొందించి తెలంగాణ సమాజానికి అందించి మలివిడత పోరాటానికి కెసిఆర్ తో కలిసి రాష్ట్ర సాధన లో 2011జూన్ 21న పరమాపదించారని తెలియ చేశారు..

ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల నాయకులు గుండగాని దుర్గయ్య. గోపగాని రమేష్. తడకమళ్ల రవికుమార్. గోపగాని వెంకన్న సోమేశ్. లతీఫ్. నల్లబెల్లి వెంకన్న. అశోక్. మల్లికార్జున్. మల్లేష్. మధు. సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు.



కోడేరు ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) ప్రతి సంవత్సరం ఆగస్టు 01 నుంచి 07వ తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలు బుధవారము కోడేరు మండలం రాజాపూర్ జిపి 4వ అంగన్వాడి సెంటర్ టీచర్ చెరుకుపల్లి అరుణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిదులుగా కార్యదర్శి విష్ణు, ఎమ్మెల్ హెచ్పి శిరీష, ఏఎన్ఎం శాంతమ్మ హాజరై మాట్లాడుతూ. ప్రతి తల్లి తనకు పుట్టిన పిల్లలకు ముర్రు పాలను తప్పనిసరిగా పట్టించాలని,ముర్రు పాలలో ఉండే వ్యాధి నిరోధక శక్తి వలన పిల్లలు ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని అన్నారు. ముర్రుపాలను సేవించిన పిల్లలు శారీరకంగా ఎదుగుతారని, అలాగే ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని ఇవ్వాలని, అలా చేసిన బిడ్డలు ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని తల్లులకు, బాలింతలకు,గర్భిణిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సి అంజనమ్మ, షఫీదాబేగం,సౌజన్య, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా జరుపుకున్న ప్రొఫెసర్ జయశంకర్,గద్దర్ ల జన్మదిన వేడుకలు

కోడేరు ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) జడ్పిహెచ్ఎస్ రాజాపూర్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జ్ హెడ్ మాస్టర్ ఆంజనేయులు అధ్యక్షత వహించారు. తెలుగు ఉపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితం మొత్తం తెలంగాణ కొరకు త్యాగం చేశారని వారి సేవలను కొనియాడారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, అని నినాదాలు చేశారు. 1969,1995 తొలి మలిదశ ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించారని. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందు వు%శీ%చి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించారు. మా వనరులు మాకు ఉన్నాయి మా వనరులపై మాకు పూర్తి అధికారం కావాలి అని నొక్కి వక్కానించారు. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె,



మా రాష్ట్రం మాకు కావాలి. అంటూ విన్నవించారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండో వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా, అనే పాట ద్వారా తెలంగాణ ఉద్యమం వైపు అందరినీ నడిపించారు. నిండు అమావాస్యనాడు ఓ లచ్చ గుమ్మడి,ఆడపిల్ల పుట్టేనాని ఓ లచ్చ గుమ్మడి. అనే పాటల ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను,ఆడపిల్ల గొప్పతనాన్ని తెలియజేశారని, ఇద్దరు గొప్ప నాయకుల గురించి విద్యార్థుల తో పంచుకోవడం చాలా సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ఈ నాయకుల అడుగుజాడల్లో విద్యార్థులు కూడా భవిష్యత్తులో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, గట్టయ్య, మల్లికార్జున్, శ్రీశైలం, శ్రీలత, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రైమరీ స్కూల్లో ప్రొఫెసర్ జయశంకర్ గద్దర్ చిత్రపటాలకు హెచ్ఎం అలివేలమ్మ శివకుమార్ మహేష్ మల్లికార్జున్ చంద్రకళ పూలమాలవేసి నివాళులర్పించారు.

## టిపియూఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

చేవెళ్ల,ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) ఆధ్వర్యంలో బుధవారం చేవెళ్లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కె.హన్మంత్ రావు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలని, అలాగే ఉద్యోగులపై మోపిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, 2003 డీఎస్సీలో ఎంపికైన వారికి కోర్టు సూచనల ప్రకారం ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల నడుమ ఒకే విధమైన సర్వీస్ రూల్స్‌ను తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులను త్వరితగతిన క్రమబద్ధీకరించాలన్నారు. అదేవిధంగా ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 010 పద్ధతిలో జీతాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేసి, పీఆర్సీ గడువు ముగిసిన నేపథ్యంలో నూతన పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశీరావు, గౌరవ అధ్యక్షుడు గణపురం సురధీర్, మండల కోశాధికారి దూత కృష్ణ, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మోర లక్ష్మణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పిల్లలను వాగు దాటిస్తున్న శేఖర్ మాస్టారు

### -సురక్షితంగా తమ ఇళ్లలకు చేరిన పిల్లలు



గాదిగూడ, ఆగస్టు 06(విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలంలోని అర్జుని మరుగూడ గ్రామానికి చెందిన పిల్లలు అర్జుని గ్రామ ఎంపీపీఎస్ పాఠశాలలో చదువుకోవడానికి విద్యార్థులు వాగును దాటి పాఠశాలకు వస్తున్నారు.బుధవారం కురిసిన వర్షంతో పాటు ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో.. సాయంత్రం సమయానికి వాగులో ప్రవాహం భారీగా పెరిగింది.పాఠశాల ముగిసిన తర్వాత పిల్లలు తిరిగి తమ గ్రామానికి వెళ్లేందుకు సిద్ధం కాగా ఆ వాగులోని వరద ప్రవాహాన్ని చూసి భయపడ్డారు.ఈ విషయాన్ని తమ ఉపాధ్యాయుడు మెస్రం శేఖర్ కు తెలపగా విద్యార్థులను ఎలాగోలా వారి ఇళ్లకు సురక్షితంగా చేర్చాలని నిర్ణయించుకున్నాడు.ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శేఖర్ విద్యార్థులను నడుం లోతు వస్తున్న వరద ప్రవాహాన్ని జాగ్రత్తగా దాటుకుని.. ఒడ్డుకు చేర్చటం ప్రారంభించాడు.ఇలా విద్యార్థులను సురక్షితంగా వరద దాటించాడు.ఉపాధ్యాయునికి గ్రామస్తులు కూడా సహకరించారు.మిగతా పిల్లలను ఒడ్డు దాటించి పిల్లలను సురక్షింతంగా ఇళ్లలకు చేర్చారు.

## సిద్ధాంత కర్త జయశంకర్ సార్.కు ఘనంగా నివాళి

తుంగతుర్తి ఆగస్టు 6 ( విజన్ ఆంధ్ర )తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అర్పించిన మహోన్నత వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని తుంగతుర్తి బిఆరస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు తుంగతుర్తి పార్టీ కార్యాలయం లో వారిజయంతి సందర్బంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాటికొండ సీతయ్య మాట్లాడుతూ 1936ఆగస్టు 6న జన్మించిన జయశంకర్ సార్ 1956లోనే తెలంగాణ స్వరాష్ట్ర ఆవశ్య కతను గుర్తించి ఉద్యమం వైపు ఆకర్షితు లై. సిద్ధాంతాన్ని రూపుందించి తెలంగాణ సమాజానికి అందించి మలివిడత పోరాటానికి కెసిఆర్ తో కలిసి రాష్ట్ర సాధన లో 2011జూన్ 21న పరమాపదించారని తెలియ చేశారు.. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల నాయకులు గుండగాని దుర్గయ్య. గోపగాని రమేష్. తడకమళ్ల రవికుమార్.గోపగాని వెంకన్న సోమేష్. లతీబ్. నల్లబెల్లి వెంకన్న. అశోక్. మల్లికార్జున్. మల్లేష్. మధు. సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో పిల్లల రక్షణ, సంక్షేమ కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలి

చిత్తూరు, ఆగస్టు 05 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో మిషన్ వాత్సల్య లో భాగంగా 18 సంవత్సరాల లోపు పిల్లల రక్షణ సంక్షేమం ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో మిషన్ వాత్సల్య పథకం కింద జిల్లా స్థాయి పిల్లల సంరక్షణ, సంక్షేమ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్ పి మణికంఠ చందోలు, ఐ సి డి ఎస్ పి డి వెంకటేశ్వరి, జెడ్ పి సిఈఓ రవి కుమార్ నాయుడు, డి ఈ ఓ బి.వరలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనాథ పిల్లలు, చైల్డ్ లేబర్, భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించాలన్నారు. ఆగస్టు నుండి ప్రతి నెల పిల్లల అపహరణ, అత్యాచారాలు, వేధింపులకు సంబంధించి వివరాలను అందించాలన్నారు. జిల్లాలో 8 నుండి 10 శాతం చైల్డ్ ప్రెగ్నెన్సీ కేసులు నమోదవుతున్నాయని, అబార్షన్ లు జరుగుతున్నాయని తెలిపారు. బేటి బచావో - బేటి పడావో కార్యక్రమం ద్వారా సమస్యాత్మక ప్రాంతాల్లో ఎం ఎస్ కే ల ద్వారా అవగాహన చర్యలు చేపట్టాలని, బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ హాస్టళ్లను అధికారులు స్వయంగా తనిఖీ చేసి పిల్లల సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థులు వారి ఇంటి వద్ద, పాఠశాలలో, హాస్టళ్లలో ఎదుర్కొంటున్న సమస్యలను చాకచక్యంగా అడిగి తెలుసుకోవాలన్నారు. పోలీస్, రెవెన్యూ, ప్రైవేట్ సంక్షేమ సంస్థల ద్వారా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సమస్య పరిష్కారంలో భాగంగా సమస్య జరిగిన ప్రదేశాలను గుర్తించి వారి కుటుంబాల దగ్గరకు వెళ్ళి కౌన్సెలింగ్ ఇవ్వడం, అత్యవసరమైన అన్ని సహాయక చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర వైద్యం, ఆవాసం వంటి ఖర్చులను ప్రభుత్వం నుండి భరించడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్ పి మాట్లాడుతూ పోక్సో, అత్యాచార బాధితుల కుటుంబాలలో ధైర్యం నింపడం నైతిక బాధ్యత తీసుకోవాలని తెలిపారు. తల్లి దండ్రులు కొంత మంది చదవలేదని, మానసిక సమస్యలు ఉన్నాయని, బంధుత్వం అని ఇతర కారణాల కారణంగా మైనర్ లకు వివాహం చేస్తున్నారన్నారు. జిల్లాలో సమస్యాత్మక 180 ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, కమిటీ సభ్యుల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు. 80 కి పైగా ప్రభుత్వ బాలికల, మహిళల సంక్షేమ హాస్టల్ లు ఉన్నాయని, వీటిని బయట వైపు నుండి సి సి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని, వీటితో పాటు ప్రైవేట్ హాస్టళ్లను కూడా పర్యవేక్షిస్తున్నామన్నారు. పోక్సో మరియు అత్యాచార కేసులకు సంబంధించి కమిటీ సభ్యులు సమస్య ప్రదేశాలకు వెళ్లి అనలైన బాధితుల వివరాలను నిర్ధారించడం లో సహకరించాలన్నారు. మిషన్ ట్రేస్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు 18 సం.ల లోపు పిల్లలను గుర్తించి వారిని పరీక్షించి, స్టేట్మెంట్ రికార్డు చేసి చట్టం ప్రకారం న్యాయం చేయడం జరుగుతుందన్నారు.

## గ్రామీణ ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పిల పాత్ర ముఖ్యమైనది: దేగల అంజయ్య యాదవ్

యాదాద్రి ఆగస్టు 06 వలిగొండ (విజన్ ఆంధ్ర) ఆర్ఎంపీ,పీఎంపీలకు విధివిధానాలు ప్రకటించి గ్రామాల్లో వైద్యం చేసేందుకు గుర్తింపు సర్టిఫికెట్ జారీ చేయడానికి కృషి చేస్తున్న ఈ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వలిగొండ మండల మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడు దేగల అంజయ్య యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పిల పాత్ర ముఖ్యమైనదన్నారు. గత ప్రభుత్వ హాయంలో వీరిసేవలను పట్టించుకోక పోవడం విచారకరమన్నారు. గతంలో చాలామందికి పరీక్షలు నిర్వహించి కూడా సర్టిఫికెట్లు ప్రధానం చేయలేదన్నారు. తమకు విధించిన నియమాల ప్రకారమే వైద్యాన్ని అందిస్తామన్నారు ఈ ప్రభుత్వం తమను గుర్తించి వైద్య సేవలు అందించేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ వృత్తి పై ఎంతో మంది జీవనోపాధి పొందుతూ. అనేక గ్రామాలలో ప్రజల ప్రాణాలనుకాపాడుతున్నామన్నారు.



వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామీణ వైద్యులకు అండగా నిలిచిన నేత అని గుర్తు చేశారు ప్రజా పాలన ప్రభుత్వములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్న సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు

## ప్రభుత్వం వచ్చి 20 నెలలైనా గౌరవెల్లి ప్రాజెక్టులో తట్టెడు మట్టి తీయలేదు

### కాళేశ్వరం ప్రాజెక్టు చూసి ఓర్వలేక కెసిఆర్ ని ఇబ్బంది పెడుతున్నారు - హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగస్టు 6 : కాళేశ్వరం ప్రాజెక్టును చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేక పోతుందని,కాళేశ్వరం ప్రాజెక్టుతో కెసిఆర్ కు ఎక్కడ పేరు వస్తుందో అని కాంగ్రెస్ పార్టీ భయం పట్టుకుందని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం తోనే లక్షలాది ఎకరాలకు నీళ్లు వచ్చాయన్నారు.కాంగ్రెస్ నాయకుల విమర్శలకు బిఆర్ఎస్ భయపడదని,గౌరవెల్లి ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేసి నీళ్ళు అందిస్తారో స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కెసిఆర్ తన ప్రాణాన్ని సైతం కుడా లెక్క చేయకుండా పోరాడి చివరికి సాధించుకున్న తెలంగాణ ప్రజలు బాగుండాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకవచ్చి ప్రజల హృదయాలలో నిలిచిదన్నారు.తెలంగాణ రాష్ట్రములో సాగు నీరు లేక అనేక భూములు అన్ని బీడులు పడి నేర్రలు పడుతున్నాయని రైతుల జీవితాలు బాగుపడాలని గొప్ప సంకల్పంతో రాష్ట్రములో అనేక ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టి సాగు నీరు అందించినారన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందిస్తుంటే అది చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కెసిఆర్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు గడుస్తుందని, ఒక్క ప్రాజెక్టు నిర్మాణం చేసి పూర్తి చేయలేదన్నారు. బిఆర్ఎస్ కొత్త ప్రాజెక్టులను నిర్మాణం పూర్తి చేసి రైతులను ఆదుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేక కక్ష సాధింపు చర్యలతో కెసిఆర్ ని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కాంగ్రెస్ కి ప్రజలు నమ్మి అధికారం ఇస్తే పరిపాలన చేయడం చేతకాక బిఆర్ఎస్ పై అనవసరమైన విమర్శలు చేస్తూ కాలం గడుపుతుంది తప్ప ప్రజలకు




ఒరుగపెట్టిందేమి లేదన్నారు. హుస్నాబాద్ ప్రాంతం మెట్ట ప్రాంతం అని నీరు లేక రైత%శీ%గం అంత ఇబ్బందులు పడుతున్నారని మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం అనేక నిధులు తీసుక వచ్చి దాదాపు 98 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేసినారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టు దగ్గర తట్టెడు మట్టి ఎత్తి పోయలేదని ఇప్పుడు ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టు గురించి ప్రతి సమావేశంలో మాట్లాడటం తప్ప చేసింది ఏమి లేదన్నారు. ఇప్పటికైనా మంత్రి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి ఈప్రాంత రైత%శీ%గానికి సాగు నీరు అందిస్తారో లేదో ప్రజలకు తెలపాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దుల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అన్వర్ పాషా, నాయకులు బద్దిపడిగే రాజీ రెడ్డి,మేదిని వెంకటస్వామి, సంపత్, గద్దం సదనందం, పాకాల శ్యామ్ సుందర్, మేకల వికాస్ యాదవ్, జెరిపోతుల సునీత లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.